Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

సంపుటి : 01 సంచిక : 58 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 25-2-2025 పేజీలు : 12 వెల : 2/-

# రసవత్తరంగా టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక..!



- ఆసక్తికరంగా మారిన ఎమ్మెల్సీ ఎన్నిక..
- కాంగ్రెస్, బీజేపీ మధ్య నువ్వా..
- నేనా ఫైట్.. గట్టి పోటీ ఇస్తున్న ఇండిపెండెంట్!
- పీఆర్టీయూ చీలిక లాభం ఎవరికి?
- సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు యూటీఎఫ్ ప్రయత్నం..

**హైదరాబాద్:** తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. ఇవాళ్టితో నామినేషన్లు స్వీకరణ ముగియనుంది. ఫిబ్రవరి 27న ఎన్నికల జరగనున్నాయి. మార్చిన 3న ఫలితాలను ప్రకటించనున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలపై సీరియస్గానే దృష్టి పెట్టాయి. ఇక, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితం ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ నల్గొండ - ఖమ్మం - వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నిక రసవత్తరంగా మారింది. పీఆర్టీయూ, యూటీఎఫ్, టీపీయూఎస్ సంఘాల మధ్య పోటీ వాడివేడిగా సాగుతోంది. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు యూటీఎఫ్ ప్రయత్నిస్తుండగా, ఈ సారైనా గెలిచి కోల్పోయిన స్థానాన్ని నిలబెట్టుకోవాలని పీఆర్టీయూ పావులు కదుపుతోంది. మరో వైపు ఎలాగైనా బోణీ కొట్టాలన్న లక్ష్యంతో టీపీయూఎస్ ప్రయత్నిస్తోంది. దీంతో ఈ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఆసక్తికరంగా మారింది.వరంగల్-ఖమ్మం- నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికకు నగారా మోగింది. మార్చి నెల 29వ తేదీతో ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీ కాలం పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికను నిర్వహిస్తోంది. నల్లగొండ కలెక్టరేట్లోనే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటితో ముగియనుంది. ఫిబ్రవరి 11న స్క్రూట్నీ, 13వ తేదీన ఉపసంహరణ, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలను లెక్కించనున్నారు. కాగా, ఇప్పటి వరకు 23 మంది అభ్యర్థులు 50 నామినేషన్లు దాఖలు చేశారు.



## బిజెపి, బిఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు

- రేవంత్ రెడ్డి

- కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతి నెల రూ.600 కోట్ల వడ్డీని చెల్లిస్తున్నాం: రేవంత్ రెడ్డి
- కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారన్న రేవంత్ రెడ్డి
- ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తారీఖున వేతనాలు ఇవ్వలేదని విమర్శ
- పదేళ్లలో కేసీఆర్ నోటిఫికేషన్లు ఇవ్వలేదని విమర్శ

2

## మేం ఉన్నంత వరకూ.. మీకు అది దక్కదు: పవన్



**అమరావతి:** తమ పార్టీకి ప్రతిపక్ష హెూదా కావాలంటే పోరాటం చేస్తున్న వైఎస్ఆర్సిపి పార్టీపై జనసేన అధినేత, రాష్ట ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు. సోమవారం నుంచి ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలకు ఆయన తన పార్టీ ఎమ్మెల్యేతో హాజరు అయ్యారు. ఇక సభలో గవర్నర్ ప్రసంగం అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ ఉండగా వైసిపికి ప్రతిపక్ష హెూదా ఎలా ఇస్తారు అని ఆయన ప్రశ్నించారు. టిడిపి తర్వాత అత్యధిక స్థానాలు తమ పార్టీకే వచ్చాయని.. తమ కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా.. వైసిపికి ప్రతిపక్ష హెూదా దక్కేది అని ఆయన అన్నారు. ఇక గవర్నర్ ప్రసంగాన్ని బహిష్కరించడం సరైన పద్ధతి కాదు అని అన్న పవన్.. ఓట్ల శాతం ప్రకారం ప్రతిపక్ష హెూదా కావాలంటే.. జర్మనీకి వెళ్లాలని ఎందుకంటే అది అక్కడే సాధ్యమని పేర్కొన్నారు. ప్రతిపక్ష హెూదా అనేది ఎవరో ఇచ్చేది కాదు అని దాని కొన్ని నియమ నిబంధనలు ఉంటాని ఆయన తెలిపారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకూ వైసిపికి ప్రతిపక్ష హెూదా దక్కదని పవన్కళ్యాణ్ అన్నారు.

## పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ



2లో

- 19వ విడత నిధులను విడుదల చేసిన మోదీ
- 9.7 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్లను విడుదల చేసిన కేంద్రం
- ఒక్కో రైతుకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.6 వేలు



## వెస్ట్బ్యాంక్పై పట్టు బిగిస్తున్న ఇజ్రాయెల్

**జెనిన్ ( వెస్ట్బ్యాంక్):** ఆక్రమిత వెస్ట్బ్యాంక్లోకి దశాబ్దాల తరువాత ఇజ్రాయెల్ యుద్ధ ట్యాంకులు ఆదివారం మొట్టమొదటిసారి ప్రవేశించాయి. వెస్ట్బ్యాంక్లో తమ దళాలు ఒక ఏడాది పాటు ఉంటాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ప్రకటించిన తరువాత ఇది "ప్రమాదకరమైన దూకుడు"గా పాలస్తీనా అధికారవర్గాలు ధ్వజమెత్తుతున్నాయి. ఇజ్రాయెల్పై సాయుధ పోరుకు కేంద్ర స్థానంగా ఉన్న జెనిన్ లోకి ఇజ్రాయెల్ యుద్ధ ట్యాంకులను పంపించింది. దశాబ్దాల క్రితం ఇజ్రాయెల్ దాడుల్లో సొంత ప్రాంతాలను

మిగతా 2లో




## ఈ ప్రమాదాన్ని రాజకీయం చేయొద్దు: కోమటిరెడ్డి

**హైదరాబాద్:** ఎస్ఎల్ బిసి ప్రమాదాన్ని రాజకీయం చేయడం సరికాదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఎస్ఎల్బిసి ప్రమాద స్థలి దోమలపెంటకు ఆయన బయలుదేరి వెళ్లారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు నిరంతరం అక్కడ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ గతంలో తూప్రాన్ రైలు ప్రమాదంలో.. స్కూల్ విద్యార్థులు చనిపోతే కెసిఆర్ కనీసం పరామర్శించలేదని విమర్శించారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అందరం కలిసికట్టుగా ఉండాలని చెప్పారు. ఆపదలో ఉన్నవారికి మనం మనోధైర్యం ఇవ్వాలని, బాధితులను సురక్షితంగా

మిగతా 2లో

## ఎన్నికల్లో కాంగ్రెస్కు మూడో స్థానం వస్తుంది: బండి సంజయ్



2

## రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ



2



## ముస్లింల ఓట్లు అడిగే వారు మతకలహాలు నివారించలేక పోయారు

**పాట్నా :** లాలూ ప్రసాద్ యాదవ్ సారథ్యం లోని ఆర్జేడీ కాంగ్రెస్ మహాఘట్ బంధన్ కూటమిపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ' అధికారంలో ఉన్నప్పుడు ముస్లింల ఓట్లు పొందుతారు. కానీ మత కలహాలను నివారించడంలో విఫలం అయ్యారు ' అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ , రాష్ట్ర గవర్నర్ అరిఫ్ మహ్మద్ ఖాన్ తదితరులు సోమవారం భాగల్పూర్లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. 1989లో భాగల్పూర్లో జరిగిన మతకలహాల్లో దాదాపు వెయ్యిమంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో నితీశ్ కుమార్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. '2005లో తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చే వరకు

మిగతా 2లో

# రసవత్తరంగా టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక..!

ఇక, ఈ ఎన్నికకు నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. మూడు ఉమ్మడి జిల్లాల్లోని 12 జిల్లాల్లో 200 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా 24,905 మంది టీచర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ కూడా నల్లగొండలోనే నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రస్తుత ఎన్నికల్లో యూటీఎఫ్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, పీఆర్టీయూ తరఫున శ్రీపాల్ రెడ్డితోపాటు ఒకప్పుడు కీలకంగా పని చేసిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నారు. బీజేపీ అనుబంధ సంఘమైన టీపీయూఎస్ నుండి సరోత్తమ్ రెడ్డి, ఇండిపెండెంట్ గా కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి పోటీ పడుతున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎన్నిక ఆసక్తికరంగా ఉంది. గత ఎన్నికల్లో పీఆర్టీయూ నుండి పోటీ చేసిన పూల రవీందర్ కు వ్యతిరేకంగా సరోత్తమ్ రెడ్డి బరిలో ఉండడంతో ఓట్లు చీలి పరోక్షంగా యూటీఎఫ్ విజయానికి దోహదపడింది. గత ఎన్నికల్లో బీసీ, ఓసీ నినాదం బలంగా పని చేయడంతో ఓటర్లు రెండు వర్గాలుగా చీలి పోయారు. దీనికి తోడు అప్పుడు ఎమ్మెల్సీగా గెలిచిన రవీందర్ బీఆర్ఎస్ కండువా కప్పుకోవడం వివాదాస్పదమైంది. తర్వాత రవీందర్ రెండోసారి పీఆర్టీయూ, బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేయగా ఓటమి పాలయ్యారు. %ప్రస్తుత ఎన్నికల్లో పీఆర్డీయూ తరఫున శ్రీపాల్ రెడ్డి పోటీ చేస్తుండడంతో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ బీసీ నినాదాన్ని భుజానికెత్తు కున్నారు. జాక్టో మద్దతు ఇస్తున్న రవీందర్ కు కొన్ని బీసీసంఘాలు మద్దతు ప్రకటించాయి. బిజెపి మద్దతుతో బరిలో దిగిన సరోత్తమ్ రెడ్డి.. టీపీయూఎస్ తోపాటు పీఆర్డీయూ ఓటర్లు తన వైపే ఉన్నారని చెబుతున్నారు. టీచర్లలో ఉన్న ప్రధాని మోదీ చరిష్మా తన గెలుపుకు దోహదపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అధికార కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న హర్షవర్ధన్ రెడ్డి లు కూడా గెలుపు పై ధీమాతో ఉన్నారు. ఈ నలుగురు అభ్యర్థులు గతంలో పీఆర్టీయూలో కీలకంగా వ్యవహరించారు. పీఆర్టీయూలో ఏర్పడిన చీలిక ఎవరికి కలిస్తోందోనన్న చర్చ జోరుగా సాగుతోంది. దీంతో ఎమ్మెల్సీ పోరు రసవత్తరంగా మారింది.

సిట్టింగ్ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి మరోసారి యూటిఎఫ్ తరఫున బరిలో దిగారు. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందకు యూటీఎఫ్ తీవ్రంగా శ్రమిస్తోంది. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మరోసారి తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. గత ఆరేళ్ల పదవీ కాలంలో ఎమ్మెల్సీ కోటా కింద వచ్చిన రూ.9 కోట్ల నిధుల్లో 96 శాతాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులకల్పనకే ఖర్చు చేశారు. ఎమ్మెల్సీగా తనకు వచ్చిన అలవెన్స్, వేతనాన్ని కూడా సంఘానికే డిపాజిట్ చేశానని, కేవలం పెన్షన్ తోనే ఆరేళ్లుగా ఎమ్మెల్సీగా సేవ చేశానని ఆయన గుర్తు చేస్తున్నారు. పీఆర్టీయూలో పని చేసిన నలుగురు అభ్యర్థులు పోటీలో ఉండడంతో పరిస్థితులు తనకే అనుకూలంగా ఉంటాయనే ధీమాతో ఆయన ఉన్నారు. ప్రత్యేక బృందాలను నియమించి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఎన్నికల క్యాంపెయిన్ చేస్తున్నారు. టీపీటీఎఫ్ సహా లెక్చరర్లు, ప్రొఫెసర్లు, గురుకులాల మద్దతును ఆయన కూడగడుతున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఒకే నినాదంతో ఓటర్ల వద్దకు వెళ్తున్నారు. సీపీఎస్ రద్దు, మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింద జీతాలు, టీచర్ లందరికీ హెల్త్ కార్డులు, విద్యారంగాన్ని మరింత పటిష్టం చేస్తామని హామీలు ఇస్తున్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న పీఆర్సీ, డీఏల విడుదలకు చర్యలు తీసుకుంటామని ప్రచారం చేస్తున్నారు. ఎన్నికలకు నెల రోజులు కూడా లేకపోవడంతో అభ్యర్థులు ప్రచారాన్ని స్పీడప్ చేశారు. పగటి పూట ఓటర్లను కలుస్తూ ప్రచారం చేస్తున్న క్యాండిడేట్లు, రాత్రి వేళల్లో దావత్, విందు భోజనాలతో మీటింగ్ లు నిర్వహిస్తున్నారు.

గెలుపుపై అభ్యర్థులు ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు ఆసక్తికరంగా మారిన ఈ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితం ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ అందరిలో నెలకొంది. పార్లమెంటు ఎన్నికల తరువాత జరిగే అత్యంత కీలకమైన ఎన్నికలు. దీంతో అధికార పార్టీ కాంగ్రెస్ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అదేవిధంగా పార్లమెంటు ఎన్నికలలో సత్తాచాటిన బీజేపీ ఈ ఎన్నికలు మరింత కీలకంగా మారాయి. అయితే ఎప్పుడూ ఎన్నికలు అనగానే సై అనే బీఆర్ఎస్.. ఈసారికి మాత్రం నై అంటుంది. దీంతో అధికార కాంగ్రెస్, బీజేపీ తోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థుల మధ్యనే పోరు నెలకొంది. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి.

సోమవారం(ఫిబ్రవరి 10)తో నామినేషన్ల గడుపు ముగిసింది. అయితే ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటుగా పలువురు ఇండిపెండెంట్ లు ఇప్పటికే నామినేషన్ వేశారు. ఈసారి యాభై మందికి పైగానే బరిలో ఉండే అవకాశం ఉంది. అయితే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం ఈ ఎన్నికలకు దూరంగా ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ, ఇండిపెండెంట్ల మధ్య ఆసక్తికరమైన పోరు నెలకొంది. కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాదు, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణ ఎన్నికల కంటే ప్రచార స్పీడు ఎక్కువగా ఉంది. ఉత్తర తెలంగాణలో 45 అసెంబ్లీ స్థానాలలో ఉన్న పట్టభద్రులకు సంబంధించి ఈ ఎన్నికలు జరుగనున్నాయి. పార్లమెంటు ఎన్నికల తరువాత జరిగే అత్యంత కీలకమైన ఎన్నికలు. దీనితో అధికార పార్టీ కాంగ్రెస్ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అదేవిధంగా పార్లమెంటు ఎన్నికలలో సత్తాచాటిన బీజేపీ ఈ ఎన్నికలు మరింత కీలకంగా మారాయి. అయితే ఎప్పుడూ ఎన్నికలు అనగానే సై అనే బీఆర్ఎస్.. ఈసారికి మాత్రం నై అంటుంది. దీంతో అధికార కాంగ్రెస్, బీజేపీ తోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థుల మధ్యనే పోరు నెలకొంది.

సుమారుగా మూడు లక్షల యాభై ఐదు వేల ఓటర్లు ఉన్నారు. పోలైనా ఓట్లలలో యాభై ఒక్క శాతం వచ్చిన వారిని విజేతగా ప్రకటిస్తారు. ఈ క్రమంలో మొదటి ప్రాధాన్యత ఓటు తమకే వేయాలంటూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు అభ్యర్థులు. అయితే ప్రధాన పార్టీల అభ్యర్థులకు పోటీగానే ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడ గట్టి పోటీ ఇస్తున్నారు.

ఈ క్రమంలో ప్రచారం శైలిని కూడా మార్చుతూ, ప్రతి ఒక్క ఓటరును కలుస్తున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ నుండి నరేందర్ రెడ్డి, బీజేపీ నుండి అంజిరెడ్డి, ఇండిపెండెంట్లుగా ప్రసన్న హరికృష్ణ, మాజీ మేయర్ రవిందర్ సింగ్, శేఖర్ రావు తదితరులు బరిలో ఉన్నారు. ఈ ఎన్నికల తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. ఈ ఎన్నికలలో గెలిచిన పార్టీకి స్థానిక సంస్థలలో కూడా సానుకూల ఫలితాలు వచ్చే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో అధికార పార్టీ కాంగ్రెస్‌కు జీవన్మరణ సమస్య, అదేవిధంగా తాము ప్రత్యామ్నాయ పార్టీగా చెప్పుకునే బీజేపీకి ఈ ఎన్నికలు ఎంతో సవాల్. అంతే కాకుండా ఇండిపెండెంట్లు కూడా భారీగా ఓట్లు చీల్చే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు. ఈ చీల్చే ఓట్లు ఎవరి కొంప ముంచుతుందనే ఆందోళన ప్రధాన పార్టీలలో కనిపిస్తోంది.

ఫిబ్రవవరి 27వ తేదిన జరిగే ఈ ఎన్నికలకు ప్రచారానికి కేవలం కొద్ది రోజులు మాత్రమే ఉంది. దీంతో ఓటర్లని అకట్టుకునే పార్టీదే పై చెయ్యిగా నిలిచే అవకాశం కనబడుతుంది. కాంగ్రెస్ కీలక మంత్రులంతా ఈ ఎన్నికలపై దృష్టి పెట్టారు. అదే విధంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు ముగ్గురు ఎంపీలు ఈ ఎన్నికలపైనా ఫోకస్ పెట్టారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు ప్రధాన పార్టీలతో పోటీ పడి మరీ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మొత్తానికి ఈ ఎన్నికలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి.. చూడాలి మరీ ఓటర్ల తీర్పు ఎలా ఉండబోతుందో..!

# బిజెపి, బిఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు: రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫామ్ హౌస్ లో కూర్చుని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రజలు తిరస్కరించినా.. కెసిఆర్ లో మార్పు రాలేదని ఆరోపించారు. నిజామాబాద్ లోని పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ%ళ% బిజెపి, బిఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎందుకు పోటీ చేయట్లేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కెటిఆర్, కెసిఆర్ ను బిజెపి కాపాడుతోందని, బిజెపికి మద్దతివ్వకుంటే అరెస్టు తప్పదని బెదిరించారని చెప్పారు.

అమెరికా వెళ్లిన ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎందుకు రప్పించట్లేదని అన్నారు. రెడ్ కార్నర్ నోటీసు ఇమ్మంటే కేంద్రం ఎందుకు ఇవ్వట్లేదని, ఈ కార్ రేసింగ్ కేసులో కెటిఆర్ ను ఈడి ఎందుకు అరెస్టు చేయట్లేదని, ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్లలో కెసిఆర్ ఎందరో ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని, టిడిపి నుంచి తలసాని చేర్చుకుని, కాంగ్రెస్ నుంచి సబితని చేర్చుకుని మంత్రులను చేయలేదానని మండిపడ్డారు. దిల్లీ లో రాష్ట్ర ప్రాజెక్టులను మెట్రో విస్తరణను కేంద్రమంత్రులు అడ్డుకుంటున్నారని వెల్లడించారు. కృష్ణా జలాల్లో మన వాటా పెరగకుండా, ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం పనులకు కూడా అడ్డుపడుతున్నారని తెలియజేశారు. రుణమాఫీ చేసింది నిజమైతేనే, సన్న వడ్లకు రూ. 500 బోనస్ వస్తేనే కాంగ్రెస్ కు ఓటేయండని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ-కార్ రేసింగ్ కేసులో ఈడీ అధికారులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నిజామాబాద్‌లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ ఎందుకు దూరంగా ఉందో చెప్పాలని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్‌ను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కాపాడుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును అడ్డుపెట్టుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ... బీఆర్ఎస్ మద్దతు తీసుకుంటోందని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకు మద్దతివ్వకుంటే ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ తప్పదని బీఆర్ఎస్ ను బీజేపీ హెచ్చరించిందని ఆయన అన్నారు. అమెరికాకు పారిపోయిన ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును కేంద్ర ప్రభుత్వం దేశానికి ఎందుకు రప్పించడం లేదని నిలదీశారు. వారికి రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని కోరితే తమ విజ్ఞప్తిని పక్కన పెట్టారని అన్నారు.

మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని, వారు చేసిన అప్పులకు ప్రతి నెల రూ.600 కోట్ల వడ్డీని చెల్లిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్‌లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ తన పదేళ్ల కాలంలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తారీఖున వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు.

పదేళ్ల పాటు తెలంగాణ ప్రజలకు ఏమీ చేయని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమను తప్పుబట్టడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఏడాదిలోనే తాము ఏమీ చేయలేదని చెప్పడమేమిటని ప్రశ్నించారు. పదేళ్ల పాటు కేసీఆర్ నోటిఫికేషన్లు ఇవ్వలేదని, ఇచ్చిన తమపై కేసులు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చిందని ఆయన వెల్లడించారు. 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. ఉద్యోగులు పదవీ విరమణ చేస్తే వారికి ఎలాంటి ప్రయోజనాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకువెళ్లారని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించలేదని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని పూర్తిచేశామని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ ఆశయ సాధన మేరకు తమ ప్రభుత్వం కులగణన చేపట్టిందని ఆయన అన్నారు. దేశంలో ఎవరూ చేయలేని సాహసం తాము చేశామని ఆయన అన్నారు. వందేళ్లుగా జరగని కులగణనను తాము సమర్థవంతంగా నిర్వహించామని అన్నారు.

ప్రజలు తిరస్కరించినప్పటికీ కేసీఆర్‌లో మార్పు రాలేదని విమర్శించారు. కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదని ప్రజలు తీర్పును ఇచ్చారని పేర్కొన్నారు. ఫామ్ హౌస్‌లో విశ్రాంతి తీసుకోమని చెప్పారని వ్యాఖ్యానించారు. కానీ కేసీఆర్ మాత్రం ఫామ్ హౌస్‌లో కూర్చొని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకొని పార్టీ పేరును కూడా మార్చుకున్నారని విమర్శించారు. ఏడాది కాలంలో తాము ఎన్నో చేశామని, వాటిని నెరవేర్చామని భావిస్తేనే తమకు ఓటు వేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.

# వెస్ట్‌బ్యాంక్‌పై పట్టు బిగిస్తున్న ఇజ్రాయెల్

వదిలిన శరణార్థుల వారసులే ఈ శిబిరాల్లో ఉంటున్నారు. గాజాలో హమాస్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్న ఇజ్రాయెల్ ఇప్పుడిక వెస్ట్‌బ్యాంక్ పై దృష్టి కేంద్రీకరించింది.

కాల్పుల విరమణ ఒప్పందం అమలు లోకి వచ్చిన రెండు రోజుల్లో భారీగా సైన్యాన్ని అక్కడికి తరలించింది. శరణార్థులుగా మారిన పాలస్తీనియన్లను తిరిగి వెస్ట్‌బ్యాంక్‌లోకి అడుగుపెట్టకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఈ ఆపరేషన్ విస్తరిస్తోంది. వెస్ట్‌బ్యాంక్ నుంచి తమపై దాడులు పెరుగుతున్నందున ఈ ప్రాంతం నుంచి మిలిటెన్సీని రూపుమాపడమే లక్ష్మమని ఇజ్రాయెల్ చెబుతోంది.న అయితే ఇక్కడున్న 30 లక్షల మందిని సైనిక పాలన కిందికి తేవడమే ఇజ్రాయెల్ లక్ష్మమని పాలస్తీనియన్లు ఆరోపిస్తున్నారు. ఇజ్రాయెల్ ఆర్మీ చేపట్టిన దాడుల కారణంగా పట్టణ ప్రాంతాల్లో తీవ్ర విధ్వంసం జరుగుతోందని, వేలాది మందికి నిలువ నీడ కూడా లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే 40 వేల మంది పాలస్తీనియన్లు జెనిన్ వంటి పట్టణ ప్రాంత శరణార్థి శిబిరాలను ఖాళీ చేసి వెళ్లిపోయారని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ తెలిపారు. దీంతో అక్కడ కనీసం ఏడాదిపాటు ఉండేలా ఏర్పాట్లు చేయాలని మిలటరీకి ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. పాలస్తీనియన్లను తిరిగి అక్కడికి రానిచ్చేది లేదని, ఉగ్రవాదాన్ని పెరగనివ్వబోమని చెప్పారు. అయితే ఎంతకాలం పాలస్తీనియన్లను అడ్డుకుంటారో ఆయన స్పష్టం చేయలేదు. గాజాలో ఇజ్రాయెల్‌హమాస్ మధ్య యుద్ధం జరుగుతున్న సమయంలో వెస్ట్‌బ్యాంక్‌లో హింసాత్మక సంఘటనలు జరిగాయి. ఇజ్రాయెల్ కూడా ఈ ప్రాంతంపై పదేపదే దాడులకు పాల్పడింది. ఇక్కడ కనీసం 800 మంది చనిపోయారు. వీరిలో ఎక్కువ మంది మిలిటెంట్లేనని ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. అయితే గాజాతోపాటు లెబనాన్ లోనూ యుద్ధం జరుగుతున్నందున సంకీర్ణ పక్షాల నుంచి వచ్చిన ఒత్తిడుల కారణంగా ప్రధాని నెతన్యాహు వెస్ట్‌బ్యాంకులో మిలిటెన్సీ అణచివేత చర్యలను తాత్కాలికంగా వాయిదా వేసుకున్నప్పటికీ, ఇప్పుడు వెస్ట్‌బ్యాంకుపై పట్టు సాధించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. 1967లో జరిగిన యుద్ధంలో వెస్ట్‌బ్యాంక్, గాజా, తూర్పు జెరూసలెంను ఇజ్రాయెల్ ఆక్రమించుకుంది. ఈ మూడు ప్రాంతాలను కలిపి స్వతంత్ర దేశంగా ఏర్పాటు చేయాలని పాలస్తీనియన్లు చిరకాలంగా కాంక్షిస్తున్నారు.

# ఈ ప్రమాదాన్ని రాజకీయం చేయొద్దు: కోమటిరెడ్డి

తీసుకురావడానికి సలహాలు ఇవ్వాలన్నారు. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదని.. అందరినీ బయటకు తెచ్చిన తర్వాత మళ్లీ పనులు మొదలు పెడతామని కోమటిరెడ్డి స్పష్టం చేశారు.

-ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా బయటకు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడకు రాలేదని స్పష్టం చేశారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరగడంతో ఎనిమిది మంది అందులోనే చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. వారిని కాపాడేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పార్టీ సీనియర్ నేత జానారెడ్డితో కలిసి మంత్రి కోమటిరెడ్డి సహాయక చర్యలను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఓ వైపు ఎనిమిది మంది ప్రాణాపాయ స్థితిలో ఉంటే కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమని అన్నారు. టన్నెల్ వద్ద ఘటనాస్థలికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాలేదంటూ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించడాన్ని మంత్రి తప్పుబట్టారు. ఎస్ఎల్‌బీసీ ఘటన తీవ్ర విషాదకరమైనదని, ఈ ప్రమాదం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం పనిచేయడానికి సిక్కిం, ఝార్ఖండ్ సహా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ప్రాణాలతో బయటకు రావాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నామని అన్నారు. వీరిని కాపాడేందుకు ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి రంగంలోకి దిగిందని ఆయన తెలిపారు. ఎస్ఎల్‌బీసీ ఘటనపై రాజకీయ విమర్శలు చేస్తే, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. మంత్రులు ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

ఎస్ఎల్‌బీసీ వద్ద రెస్క్యూ కొనసాగుతోందని, ఈ సహాయక చర్యలకు ఇబ్బందులు రావొద్దనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడకు రాలేదని తెలిపారు. కానీ కేటీఆర్ రాలేదని విమర్శలు చేయడం సరికాదని విమర్శించారు.

సిరిసిల్లలో, కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రమాదం జరిగినప్పుడు కేటీఆర్ వెళ్లారా? అని ప్రశ్నించారు.

# రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

**- పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించకుండా ఉద్యోగులను క్షోభకు గురి చేస్తున్నారని విమర్శ**

**- 14 నెలల పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్య**

**- నిజాయితీగా పని చేసే ఉద్యోగులకు ఏం సందేశం ఇస్తున్నారని ఆగ్రహం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేయడం సరికాదని ఆ లేఖలో పేర్కొన్నారు. 14 నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. డీఏలు, జీపీఎఫ్, పెండింగ్ బకాయిలు చెల్లించకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లను రోడ్డున పడేయడం దారుణమని ఆయన అన్నారు. ఉద్యోగులకు రొటీన్‌గా చెల్లించాల్సిన బిల్లుల్లోనూ సీలింగ్ పెట్టడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. నిజాయతీగా పనిచేసే ఉద్యోగులకు ఏం సందేశం ఇస్తున్నట్లని ప్రశ్నించారు. కళాశాలల యాజమాన్యాలకు ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్సుమెంట్ బకాయిలు చెల్లించకుండా వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏప్రిల్, మే నెలలో బకాయిలు చెల్లిస్తామని, కళాశాల యాజమాన్యాలను మభ్యపెట్టడం సరికాదన్నారు. శాసనమండలి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మళ్లీ మోసపూరిత హామీలకు సిద్ధమవుతున్నారా? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ఆశ చూపి ఎన్నికల్లో గెలిచిన తర్వాత మొండిచేయి చూపారని ఆరోపించారు. శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు.

# పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

భాగల్పూర్(బీహార్) : ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 19వ విడత కిస్తు రూ. 22000 కోట్లను దేశంలోని 9.8 కోట్ల రైతుల ఖాతాల్లోకి సోమవారం బదిలీ చేశారు. ఇదిలావుండగా ప్రధాని నరేంద్ర మోడీ బీహార్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ముఖ్యమంత్రి నితీశ్ కుమార్,అనేక మంది కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎంఎల్‌ఏలు, అధికారులు కూడా ఉన్నారు. దీనికి ముందు భారత అన్నదాతల జీవితాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ కట్టుబడి ఉందని ప్రధాని మోడీ అన్నారు. 'ఎక్స్' వేదికగా 'మై గవర్నమెంట్ ఇండియా' ఖాతా నుంచి ఆయన ఓ పోస్ట్ పెట్టారు. అందులో 'మా అన్నదాతలు, వారి జీవితాలను మెరుగుపరచడానికి మా నిబద్ధత పట్ల మేము గర్విస్తున్నాము' అని పేర్కొన్నారు. బీహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా రూ.22 వేల కోట్లకు పైగా నిధులను విడుదల చేశారు. ఈ నిధులతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. పీఎం కిసాన్ పథకం కింద ఒక్కో విడత రూ.2 వేల చొప్పున ఏడాదికి మూడు విడతలు మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి.

# ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మూడో స్థానం వస్తుంది: బండి సంజయ్

**- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని జోస్యం**

**- ఓడినా, గెలిచినా పోయేదేమి లేనప్పుడు ప్రచారానికి ఎందుకొచ్చారని ప్రశ్న**

**- గత ప్రభుత్వం కుంభకోణాల కేసులను సీబీఐకి అప్పగించాలని డిమాండ్**

హైదరాబాద్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మూడో స్థానమే వస్తుందని సర్వేలన్నీ తేల్చేశాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని ఆయన జోస్యం చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఓడినా, గెలిచినా పోయేదేమీ లేదని ముఖ్యమంత్రి అంటున్నారని, అలాంటప్పుడు ఆయన ప్రచారానికి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి ఓటమి భయం పట్టుకుందని అన్నారు.

గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై మీరు విచారణ జరుపుతూ, కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పార్టీకి చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వ కుంభకోణాలను సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. అప్పుడు దోషులను లోపల వేస్తామని తేల్చి చెప్పారు.

# ముస్లింల ఓట్లు అడిగే వారు మతకలహాలు నివారించలేక పోయారు

పరిస్థితి ఏమిటి? రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా ఉంది. ఫలితంగా ప్రజలు రాత్రి పొద్దుపోయే వరకు నిద్రపోయే వారు కాదు. ముస్లింల ఓట్లు అడిగే వారు దీన్ని నిలువరించలేకపోయారు ' అని పేరు చెప్పకుండానే ఆర్జేడీ కాంగ్రెస్ పార్టీల కూటమిపై నితీశ్ కుమార్ విమర్శలు చేశారు. 1990 లో అధికారం లోకి వచ్చిన ఆర్జేడీ ప్రభుత్వం కొనసాగిన 15 ఏళ్ల పాటు భాగల్‌పూర్ నిందితులకు శిక్ష పడలేదన్నారు. తమ ప్రభుత్వం బీహార్‌లో ఏర్పాటైన తరువాతనే రాష్ట్రంలో పరిస్థితులు మారాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనతో జరిగిన మత కలహాల్లో దోషులపై విచారణ జరిగిందని, వారికి శిక్ష పడిందని చెప్పారు.

# అధిక రక్తపోటుకు ఆయుర్వేదంతో చెక్!

ఆధునిక జీవనశైలి సమస్యల్లో బీపీ (అధిక రక్తపోటు) ప్రధానమైంది. బీపీని అదుపులో ఉంచుకోవడానికి ఆయుర్వేదం కొన్ని పరిష్కారాలను సూచిస్తున్నది. వీటిని రోజూ అనుసరిస్తూ, కొన్ని ప్రత్యేకమైన శ్వాస పద్ధతులను సాధన చేయాలి. ఇవి అధిక రక్తపోటును తగ్గించడంలో దోహదపడతాయి. ఆయుర్వేదం రక్తపోటు సమస్యకు వెంటనే పరిష్కారం చూపించదు కానీ, దీర్ఘకాలికంగా పనిచేస్తుంది. ఆరోగ్యం విషయంలో ఏ మార్పయినా సరే వైద్యుల సలహా మేరకే చేసుకోవాలి.

**వెల్లుల్లి కషాయం**

ఆయుర్వేదంలో వెల్లుల్లిని రక్తాన్ని పలుచన చేసేదిగా పరిగణిస్తారు. వెల్లుల్లిలో ఎలిసిన్ అనే మూలకం ఉంటుంది. ఇది రక్తనాళాలను వ్యాకోచింప చేస్తుంది. తద్వారా రక్త సరఫరా మెరుగుపడుతుంది. పొద్దునే పరగడుపున దంచిన వెల్లుల్లి రెమ్మను వేడినీటితో కలుపుకొని తాగాలి. ఇది అధిక రక్తపోటును తగ్గిస్తుంది.

**నానబెట్టిన ఎండుద్రాక్షలు**

ఎనిమిది నుంచి పది ఎండుద్రాక్షలను రాత్రంతా నానబెట్టాలి. వాటిని పొద్దునే పరగడుపున తినేయాలి. ఎండుద్రాక్షలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో అధిక రక్తపోటుకు ప్రధాన కారణమైన సోడియం స్థాయిలను తగ్గించడంలో తోడ్పడుతుంది.

**నూనెతో మర్దనా**

శరీరాన్ని గోరువెచ్చటి నూనెతో మర్దనా చేయడం కూడా ఒత్తిడిని తగ్గిస్తుంది. నాడీ వ్యవస్థకు ఉపశమనం కలిగిస్తుంది. రక్తపోటు నియంత్రణకు ఈ రెండే కీలకంగా వ్యవహరిస్తాయి. నువ్వుల నూనె, బాదం నూనె, బ్రాహ్మీ నూనె రక్త ప్రవాహాన్ని మెరుగుపరిచి, అధిక రక్తపోటును తగ్గిస్తాయి.

**ఎలా చేయాలి?**

కొద్ది మోతాదులో నూనె తీసుకుని తల, మెడ, పాదాలకు పట్టించాలి. ఓ అరగంటపాటు అలా వదిలేయాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలి.

**తులసి నిమ్మ నీరు**

గోరువెచ్చటి నీటిలో తులసి, నిమ్మరసం కలుపుకొని తాగాలి. గుండె ఆరోగ్యానికి ఆయుర్వేదం చెప్పే రహస్యం ఇదే. తులసిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు, ఒత్తిడిని తగ్గించే గుణాలు ఉంటాయి. ఇక నిమ్మరసం శరీరంలో పేరుకుపోయిన అధిక సోడియంను బయటికి పంపించేస్తుంది.

**ఎలా చేయాలి?**


ఐదారు తులసి ఆకులను గోరువెచ్చటి నీటిలో వేసుకోవాలి. సగం నిమ్మచెక్కను ఆ నీళ్లలో పిండేయాలి. ఈ నీటిని పరగడుపునే తాగేయాలి. ప్రాణాయామం మనసు విశ్రాంతి కోసం, రక్తపోటు సమతూకంలో ఉండటానికి ఆయుర్వేదం ప్రాణాయామాన్ని సూచిస్తుంది. ఇందులో రెండు శక్తిమంతమైన పద్ధతులు ఉన్నాయి.

శీతలి ప్రాణాయామం: నాడీ వ్యవస్థకు ఉపశమనం కలిగిస్తుంది. బీపీని వెంటనే తగ్గిస్తుంది.

అనులోమ విలోమం: ఈ రకం ప్రాణాయామం శరీరంలో ఆక్సిజన్ స్థాయిలను సమతూకంలో ఉంచుతుంది. అధిక రక్తపోటు కారణంగా తలెత్తే ఒత్తిడిని తగ్గిస్తుంది.

**ఇదీ దినచర్య!**

ఆయుర్వేదం ప్రకారం అనారోగ్యకరమైన రోజువారీ అలవాట్లు శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. అధిక రక్తపోటుకు దారితీస్తాయి. కాబట్టి, బీపీ స్థాయులు అదుపులో ఉండాలంటే దినచర్య సవ్యంగా ఉండాల్సిందే. సూర్యోదయానికి ముందే నిద్ర లేవాలి. లేత ఎండలో కాసేపు గడపాలి. రక్త ప్రవాహం సాఫీగా సాగిపోవడానికి ఇది మేలుచేస్తుంది. నిర్దిష్ట సమయాల్లోనే తినేయాలి. ఉపాహారం వాయిదా వేయొద్దు. డిజిటల్ తెరలకు ఎక్కువగా అతుక్కుపోవద్దు. రాత్రి నిద్రకు ముందు అతిభోజనం వద్దు. రాత్రి పదిలోగా పడుకోవడం మంచిది.



సత్యమేవ జయతే




## దళితుల భూములకు రక్షణ కల్పించాలి.

### - తడికల శివకుమార్ బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్,భద్రాచలం నియోజకవర్గం అదనపు ఇన్ చార్జ్ .



**సత్యమేవ జయతే - భద్రాచలం** భద్రాచలం : దళితుల భూములకు ప్రభుత్వ రెవిన్యూ యంత్రాంగం రక్షణ కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్,భద్రాచలం నియోజకవర్గ అదనపు ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు.ఆదివారం నాడు వాజేడు మండలంలోని పలు పార్టీ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వాజేడు వచ్చిన ఆయనకు అరుణాచల పురం దళితులు వాజేడు మండలం లో అరుణాచల పురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 21 లోగల 8.60 తమ భూమిని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అడిగితే మేం ఆదివాసులమని బెదిరిస్తున్నారని అందుకు రెవిన్యూ సర్వేయర్ మద్దతుగా నిలుస్తున్నాడని పిర్యాదు చేశారు. ఈ విషయమై సంఘటనా స్థలానికి స్వయంగా పార్టీ శ్రేణులతో కలిసి వెల్లి పరిశీలించి న బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ ఆ విషయాను సారమై సోనవారం పత్రికా ప్రకటన చేస్తూ తక్షణమే భాదిత దళిత కుటుంబ సభ్యుల వ్యవసాయ భూమికి రక్షణ కల్పించాలని కోరారు,ఆక్రమించేందుకు ప్రయత్నం చేసిన సదరు వ్యక్తులపై పోలీసు లు కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14,16,17,21 ప్రాథమిక హక్కుల ప్రకారం ,అసైండ్ మెంట్ ల్యాండ్ యాక్ట్ ప్రకారం దళితుల కు అంటరానితనం నిర్మూలన కొరకు కేటయించ బడిన భూములను ప్రయివేటు వ్యక్తులకు అధికారులు ధారాదత్తం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దళితులైన సప్పిడి సమ్మయ్య తండ్రి పేరు రామయ్య,సప్పిడి రాంబాబు తండ్రి రామయ్య,కుమ్మరి సారమ్మ భర్త ఏసు,సప్పిడి సాంభ శివరావు తండ్రి సమ్మయ్య,సప్పిడి నాగరాజు తండ్రి ముత్తయ్య అను వ్యక్తుల సాగులో ఉన్న సర్వే నంబర్ 21 విస్తీర్ణం 8.60 సెంట్లు గల సాగు భూమి ని ఆక్రమించేందుకు ప్రయత్నం చేసిన చిక్కుడు భుజంగం రావు అను వ్యక్తి ని,అందుకు సహకరించేలా వ్యవహరించిన సర్వేయర్ పై మండల తహసీల్దారు విచారణ జరిపి తగు శాఖాపరమైన. చర్యలు తీసుకోవాలని అన్నారు.లేని ఎడల బాదిత ప్రజల తో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్,నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వాజేడు మండల ఇన్ చార్జ్ కుమ్మరి రాంబాబు,నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్ చార్జ్ జనగం కేశవ్ రావు, సప్పిడి సాంబశివరావు, రాంబాబు, బాబు, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కేంద్రం లోని లీల గార్డెన్ లో హనుమకొండ డిఎంహెచ్ఓ జిల్లా మెడికల్ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య గారి ప్రథమ పురుడు వివాహం



**సత్యమేవ జయతే - ములుగు** ములుగు : కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మరియు ఎండి జాఫర్ టూ వీలర్ మెకానిక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల సతీష్ మాల మహానాడు సంఘం గౌడ జేఏసీ ఉద్యోగుల సంఘం భూపాలపల్లి జిల్లా నాయకులుబొలపె లి చందర్ గౌడ్ ఆర్ఎంపి అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చల్లగురుగుల భాస్కర్ చింత కృష్ణ తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జంగిటి రాజ్ మాస్టర్ పంచాయతీ సెక్రెటరీ అసోసియేషన్ ములుగు జిల్లా నాయకులు పత్రి శ్రీధర్ గుండె మీది వెంకటేశ్వర్లు ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గౌడ జేఏసీ ములుగు జిల్లా నాయకులు పంజాల తిరుపతి గౌడ్ ఆదివాసి ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మంకిడి రవి గారు అల్లెం భాస్కర్ ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరం రవికాంత్ ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు వజ్జా రాజుగారు తుడుం దెబ్బ ములుగు జిల్లా నాయకులు అప్పాజీ ఐలయ్య గారు టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు తదితరులు హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ అల్లం అప్పయ్య గారి ప్రథమ కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవ

## ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబని తెలంగాణ పిసిసి అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గారితో కలిసిన శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి శిరీష సత్తూర్.





**సత్యమేవ జయతే - శేర్లింగంపల్లి** శేర్లింగంపల్లి : తెలంగాణ రాష్ట్ర మహిళ న్యాయ సదస్సు కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ కు విచ్చేసిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అల్కలంబ గారిని తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారితో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి శిరీష సత్తూర్ గారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను శిరీష సత్తూర్ గారు ఆమెకు వివరించారు. అంతేకాకుండా మహిళా సాధికారతకు చేయవలసిన పలు కార్యక్రమాలు గురించి కూడా ఈ సమావేశంలో చర్చించడం జరిగింది.

# ప్రజా వాణికి 109 ఫిర్యాదులు





### ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**సత్యమేవ జయతే, వికారాబాద్ ప్రతినిధి** ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 109 పిర్యాదులు సమర్పించారని,వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు ) సుదీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క నెలలో పంట చేతికి వస్తుది అనగా ఇంకా కాలువకు నీళ్లు వదలని అధికారులు..

### ఈ విషయంపై అడిషనల్ కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించిన బల్గెర గ్రామ రైతులు



**సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్** జోగులాంబ గద్వాల్ : ఒక నెల లో చేతికి వస్తున్న పంట,నాశనం అవుతుందని,వెంటనే బల్గెర మరియు వివిధ గ్రామాలకు కాలువలో నీరు వదలాలని గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ కు బల్గెర గ్రామ రైతులు వినతి పత్రం అందజేశారు... ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ స్పందిస్తూ.. 24 గంటలో మీ గ్రామా కాల్వలకు నీరు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు...

- ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ...ర్యాలంపాడు రిజర్వాయర్ లో నీళ్ళు ఉన్న మద్దెల బండ గ్రామం వరకే నీళ్ళు వదలారని వారు ఆరోపించారు.... చేతికి వచ్చిన పంట కండ్ల ముందే నాశనం అవుతుంటే అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు అని వారు ఆరోపించారు.... 24 గంటల్లో మా కాలువలకు నీళ్లు రాకుంటే పెద్ద ఎత్తున కలెక్టరేట్ ఎదురుగా నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.....ఈ కార్యక్రమంలో బాసు గోపాల్,కురవ పల్లయ్య,సుంకన్న,కసర తిమ్మప్ప,నల్లగట్టు రాముడు,సిరనా గళ్ళ అయ్యన,సిరనా గళ్ళ బతలయ్య,నాగప్ప,కురువ గెంట బతలయ్య,తిక్కయ్య గాళ్ళ బజారి, నల్లగట్టు చిన్న రాముడు,తయప్పా,గద కండ్ల ఆనంద్,బసప్ప,చిన్న ఆనంద్,కురువ భీమయ కొడుకు,చాకలి నరసప్ప,కుర్వ నరసింహులు,మరియు రైతులు పాల్గొన్నారు....

## రాయలసీమ మాలల యుద్ధ గర్జన సభ విజయవంతం

### - మాలలు సంఘటితంగా ఉద్యమించాలి

### - ముఖ్య అతిధి గా పాల్గొన్న చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి





**సత్యమేవ జయతే - కర్నూల్** కర్నూల్ : అతిధులుగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మాజీ పార్లమెంటు సభ్యులు జి వి హర్షకుమార్, మాల మహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకటరావు, పి వి రావు గారి సోదరులు పి ఎస్ ఎన్ మూర్తి,మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కొమ్మతోటి పౌలు గార్లు తదితరులు ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ వివేక్ వెంకటస్వామి గారు మాట్లాడుతూ మాలలు సంఘటితంగా ఉద్యమించినప్పుడే హక్కులు సాదించుకుంటామని, అన్ని రాజకీయ పార్టీలు మాలల పై వివక్షను చూపిస్తున్నాయని, మాలలను అణగదొక్కాలని వర్గీకరణ చేస్తున్నారని మాలల కు ఆత్మగౌరవం కష్టపడే తత్వం, అందరిలో కలిసి పోయే గుణం ఎక్కువగా ఉంటుంది అని, అన్నారు. భారత రాజ్యాంగమే మనకు రక్ష అని దానిని కాపాడు కోవలసిన బాధ్యత మనపైన ఎక్కువగా ఉందని అన్నారు.

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మాలల కు వ్యతిరేకంగా పని చేస్తారని, అప్పుడు ఇప్పుడు వర్గీకరణకు సూత్రదారి ఆయనేనని, మాలలు తెలుగు రాష్ట్రాలలో గురు శిష్యుల చేతుల్లో మోసపోయి గోస పడుతున్నారని చెన్నయ్య పేర్కొన్నారు, రాజ్యాంగ విరుద్ధంగా చేసే వర్గీకరణ ను న్యాయ బద్ధంగా అడ్డుకుంటామని తేల్చి చెప్పారు, మందకృష్ణ మాదిగ మనువాదులతో చేతులు కలిపి మాలలపై విషం చిమ్ముతున్నారని ఆయన కోరే వర్గీకరణ దళితుల అభివృద్ధికి కాదని మనువాద ఎజెండా అమలుకే అని చెన్నయ్య ఆరోపించారు.

ఈ రాయల సీమ యుద్ధ గర్జన సభకు యాట ఓబులేషు అధ్యక్షత వహించగా, మాధవ స్వామి, జయారాముడు, యమల సుదర్శన్, అశోక రత్నం శ్రీమతి ఎం సరళ, శ్రీమతి రమ, తదితరులు పాల్గొన్నారు

### చౌ టా కూర్ మండల ప్రత్యేక అధికారిగా శ్రీమతి ఎం వసంత కుమారి నియామకం



**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి**పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని చౌటకూర్ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పశు వైద్య అధికారి అయిన శ్రీమతి ఎం వసంత కుమారిని మండల ప్రత్యేక అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఉత్తర్వులు జారీ చేశారు దీంతో వసంత కుమారి సోమవారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టారు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన వసంత కుమారిని చౌటకూర్ మండల ఎంపీడీవో ఎం శంకర్ ఎంపీ ఓ శ్రీకాంత్ చౌటకూర్ గ్రామ కార్యదర్శి సందీప్ గౌడ్ జూనియర్ సహాయకులు ప్రీతం వీరు అందరూ కలిసి నూతనంగా మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి ఎం వసంత కుమారి గారిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన వసంతకుమారి మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా పనిచేస్తామన్నారు అంతేకాకుండా రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని మండలంలోని ఏ ఒక్క గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఒక్క గ్రామ కార్యదర్శి తమ తమ గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెనువెంటనే పరిష్కరించే దిశగా ప్రతి ఒక్క గ్రామ కార్యదర్శి పని చేయాలన్నారు ఇందులో ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

### ఏటీఎం చోరీకి విఫలయత్నం




**సత్యమేవ జయతే/ నర్సాపూర్:** మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని గోల్డెన్ చికెన్ సెంటర్ పక్కన గల యాక్సిస్ బ్యాంక్ ఎటిఎంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు ఏటీఎంలోకి చొరబడి ఏటీఎం మిషన్ డ్యామేజ్ చేసి డబ్బులు చోరీ చేయడానికి ప్రయత్నం చేశారు. ఎటువంటి డబ్బులు రాకపోవడంతో వెనుతిరిగినట్లు పోలీసులు తెలిపారు. యాక్సిస్ బ్యాంక్ ఛానల్ ఎగ్జిక్యూటివ్ నీరుడు యాదగిరి కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నర్సాపూర్ ఎస్సై లింగం తెలిపారు.

సత్యమేవ జయతే



## ప్రజల పై బీరప్ప,మల్లన్న స్వాముల ఆశీస్సులు ఉండాలి:

## నీలం మధు ముదిరాజ్













తెల్లాపూర్ మున్సిపాలిటీ ముత్తంగి గ్రామంలో జరుగుతున్న బీరప్ప స్వామి, మల్లికార్జున స్వామి ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరప్ప, మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ బీరప్ప, మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు



ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు పుల్ల కృష్ణ, చిల్వరి శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నాయకులు అశోక్, సంజీవ్, దానయ్య, సందీప్ యాదవ్, ప్రవీణ్, కృష్ణ చారి,మల్లేష్,రాజు,కాలి,శంకర్, ప్రవీణ్, దత్తు, నందు, గ్రామ పెద్దలు,ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు కాంగ్రెస్ వైపే..

**ఏడాదిలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు..**

**సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దావోస్ వేదికగా తెలంగాణకు రెండు లక్షల కోట్ల పెట్టుబడుల వెల్లువ...**

**ప్రైవేట్ రంగంలో వేల మందికి ఉపాధి కల్పన..**

**యువతకు నైపుణ్యాల కల్పనకు స్కిల్ యూనివర్సిటీ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు..**

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ కు పట్టం కట్టండి..**

**కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి..**

**నీలం మధు ముదిరాజ్..**







**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి**

ప్రతిక్షణం నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేస్తూ ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఒక ఏడాదిలోనే 56వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపే పట్టబద్రులు ఉన్నారని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

సోమవారం పటాన్చెరు నియోజకవర్గంలోని అశోక్ నగర్ సితార గ్రాండ్ లో పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన రాష్ట్ర ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గారితో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా నీలం మధు, మెట్టు సాయి, కాట శ్రీనివాస్ గౌడ్ గార్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గత పది ఏళ్లలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన నిరుద్యోగులకు పెద్దపీటవేస్తూ అధికారం చేపట్టిన ఏడాదిలోనే 56వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు భరోసా గా నిలబడుతూ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ప్రభుత్వ రంగంలోనే కాకుండా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలతో పాటు ఉపాధి కల్పన మార్గంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్న విషయాన్ని నిరుద్యోగులు గమనించాలన్నారు. గత నెలలో దావోస్ వేదికగా జరిగిన అంతర్జాతీయ సదస్సులో తెలంగాణకు రూ. ఒక లక్ష అరవై అయిదు వేల కోట్ల పెట్టుబడులు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించనుందన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు మెరుగైన వృత్తి నైపుణ్యాలను కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పి అత్యుత్తమ ప్రమాణాలతో వివిధ రంగాలలో శిక్షణ అందిస్తుందన్నారు. దానికి తోడు విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలు పొందేలా ప్రతి నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నెలకొల్పి అత్యుత్తమ విద్యను అందించే విధంగా కృషి చేస్తుందన్నారు. తెలంగాణలోని పట్టబద్రులు చైతన్యవంతులని తమకు అన్ని విధాల న్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి సేవలను వారు అర్థం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ఉమ్మడి మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి



మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంకుంట అంక్షారెడ్డి , ప్రధాన కార్యదర్శులు రఘురాం శివాంత్ రెడ్డి, షామిలి, పట్టభద్రులు,పటాన్చెరు నియోజకవర్గ మున్సిపల్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రలోభాలు-ప్రయోజనాలు!

**సత్యమేవ జయతే - లైఫ్ స్టోరీస్**

**ఆకాశంలో ఒక 'గ్రద్ద' ఆహారం కోసం చూస్తుండగా...**



ఒక 'నక్క' ఎర్రలతో నిండిన బండి లాగుతూ వెళ్తోందట... పై నుండి దీన్ని చూసిన గ్రద్ద రయ్యిమని ఆ నక్క ముందు వాలి "ఆ ఎర్రలు కావా"లని నక్కను అడిగిందట.

అప్పుడు ఆ నక్క "తప్పకుండా ఇస్తాను, కానీ కొంత వెల అవుతుంది!" అన్నదట.

దానికి ఆ గ్రద్ద "ఏమివ్వాలి? ఎంత ఇవ్వాలి?" అని అడిగితే%ా% "నీ రెండు ఈకలు ఇస్తే నేను ఒక ఎర్రను ఇస్తాను" అని నక్క అన్నదట.

గ్రద్ద తన రెండు ఈకలు పీకి ఇచ్చిందట. నక్క వాటిని తీసుకుని ఒక ఎర్రను తీసి ఇచ్చిందట.

దాన్ని తింటూ 'ఆహ ఎంత రుచిగా ఉంది మళ్ళీ ఇంకొకటి తిందాం!' అని మళ్ళీ నక్క దగ్గరకు వచ్చిందట. అలా రుచి మరిగి మళ్ళీ మళ్ళీ తన ఈకలనిచ్చి ఎర్రలను కొంటూ వచ్చిందట ఆ గ్రద్ద. చివరికి ఆ గ్రద్ద ఒంటిమీద ఈకలన్నీ అయిపోయాయి. అప్పుడు ఒక్కసారిగా నక్క పెద్దగా నవ్విందట. గ్రద్ద తేరుకొని నిజం తెలుసుకొనే లోగా తన ఈకలన్ని ఊడి పైకి ఎగరలేక పోయింది. నక్క అమాంతం గ్రద్ద పైబడి చీల్చి తినేసింది.

విచక్షణ కోల్పోయి శక్తినంతా అమ్ముకుని, ఎగిరే శక్తిని కోల్పోయి, చివరకు ప్రాణాలు విడిచింది ఆ గ్రద్ద.

సరిగ్గా మన జీవితంలో కూడా మనల్ని ఆకర్షించి, ప్రలోభ పెట్టి మనకు తాత్కాలిక ఆనందాన్ని, ఆహ్లాదాన్ని ఇచ్చే విషయాలే మన పాలిట విషప్రాయాలై మన జీవితాలను విషాదంలో ముంచేస్తాయి. ఆకర్షణల ప్రలోభాల కారణంగా మన దృష్టి మరల్చ బడుతుంది. మనిషి యొక్క లక్ష్యాన్ని, ఏకాగ్రతను, భగ్నం చేసే పరిస్థితులు, ప్రలోభాలు అడుగడుగునా ఎదురవుతూనే ఉంటాయి.

ఒక వ్యక్తి తన ముందున్న లక్ష్యాన్ని సాధించే ప్రయత్నంలో ఆకర్షణల, ప్రలోబాలకి లొంగి తన జీవితాన్ని నాశనం చేసుకుంటాడు.

**రైటేడ్ బై .. విక్రమ్ బత్తుల**

## ఆత్మ రక్షణ కోసం కుంఫు కారేటా.

## కుంఫు కారేటలో ప్రతిభ చాటిన ఆడ పిల్లలు.

## పెద్దచింతకుంట ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి.




**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్**ఆరోగ్యం, ఆత్మ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దొహధపడుతుందని పెద్దచింతకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి తెలిపారు. ఆదివారం సంగారెడ్డి బాదర్ ఫంక్షన్ హాల్ లో మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాఠశాల మహిళా విద్యార్థులు పాల్గొని 13 గోల్డ్, 2 సిల్వర్ మెడల్స్ సాధించడం పాఠశాలకు ఎంతగానో గర్వకారణమని హితభూపలికారు. చదువుతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారియన్ మాస్టర్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ పోచయ్య, మాస్టర్ షాధుల్లా, నాగరాజు, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళా నుంచి తిరిగివస్తుండగా.. వారణాసిలో రోడ్డు ప్రమాదం..

## సంగారెడ్డికి చెందిన ముగ్గురు మృతి




**సత్యమేవ జయతే – సంగారెడ్డి** సంగారెడ్డి : ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన ముగ్గురు మృతిచెందారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఇరిగేషన్ డీఈ వెంకటరామిరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లారు. పుణ్యస్నానం ఆచరించి కారులో తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో వారణాసి వద్ద వారు ప్రయాణిస్తున్న కారు టిప్పర్‌ను ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన వెకంటరామి రెడ్డి, ఆయన సతీమణి విలాసిని, కారు డ్రైవర్ న్యాల్‌కల్ మండలానికి చెందిన మల్లారెడ్డి అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు వారిని సమీపంలోని దవాఖానకు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తివివరాలు తెలియాల్సి ఉన్నది.

## తీన్మార్ మల్లన్నను కలిసిన కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



**సత్యమేవ జయతే, వికారాబాద్ ప్రతినిధి** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ బీసీల తరఫున పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పోరాటాన్ని అభినందించారు. బీసీలను కొందరు ఓటు బ్యాంకు రాజకీయాలకు ఉపయోగిస్తున్నారని, బీసీలు శాసించే స్థాయికి ఎదగాలని అన్నారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, బీసీలందరూ ఐక్యమత్యంతో ఉండాలని అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే గుర్తింపు లభిస్తుందని అన్నారు.

## మున్సిపల్ కనీస కార్మికులకు వేతనాలు చెల్లించాలి. సిఐటియు జిల్లా అధ్యక్షుడు మహిపాల్.



సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్. వికారాబాద్ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు 26000 ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని అందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, పిఎఫ్ కటింగ్ స్లిప్పులు ఇవ్వాలని, ప్రతి వారం సెలవు ఇవ్వాలని, ప్రతినెల రెగ్యులర్ వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ, తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన ధర్నా చేయడం జరిగింది. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, కార్మికులు రాములు బుచ్చయ్య దశరథ్ గట్టయ్య రత్నం కమలమ్మ ధర్మీపై మరియమ్మ శ్రీనివాస్ వెంకటయ్య బాబు తదితరులు పాల్గొన్నారు




సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి: ఈరోజు పుల్కల్ మండలం, ఇసోజీపేట గ్రామములో ఏరువాక కేంద్రం -సంగుపేట్ రాహుల్ విశ్వకర్మ శాస్త్రవేత్త ఆధ్వర్యంలో వరి పంటలో క్షేత్ర సందర్శన నిర్వహించడం జరిగింది. ప్రధానంగా వరిలో చీడ పీడల మరియు తెగుళ్ళ యాజమాన్య పద్ధతులు రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో శాస్త్రవేత్త మాట్లాడుతూ వరి పంటలో అక్కడక్కడ కాండం తొలుచు పురుగు గాయ లక్షణాలు గమనించడం జరిగింది, నివారణకు ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3%+% గుళికలు 10 కిలోలు ఇసుకలో కలిపి సమానంగా చల్లాలి అని తెలిపారు, ఉధృతిని బట్టి పురుగు ఉనికి కొరకు ఎకరాకు 4-5 లింగకర్షక బుట్టలు అమర్చుకోవాలి అని తెలిపారు , ఒకవేళ పురుగు ఎక్కువగా ఉంటే కార్టప్ హైడ్రో క్లోరైడ్ అనే పురుగు మందును 2 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో %=ూబౌజ్ఞూ% విద్యార్థులు అఖిల్, జయసూర్య , గ్రామ రైతులు వెంకటేశం , రాములు , %ణూూుజ్రా 1 ూ%.శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు పాలన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత.



**సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్** సోమవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సార్ ఆదేశాల మేరకు, బంట్వరం మండలం పరిధిలోని బస్వాపురం గ్రామం లో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 01 లబ్ధిదారునికి చెక్కను పంపిణీ చేశారు. కాగా ఈడిగ్గి నర్సింలు గారి భార్య ఇందిరమ్మ కు సిఎంఆర్ ఎఫ్ చెక్కు 47500/- ఇవ్వడం జరిగింది. ఇందుకు గాను లబ్ధిదారు నర్సింలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి, సీఎం రేవంత్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ పార్టీకి ఋణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శకం రాములు మరియు బస్వపురం విలేజ్ ప్రసిడెంట్ పుల్లపల్లి పురుషోత్తం ఎన్ ఎస్ యు ఐ బంట్వరం మండలం ప్రసిడెంట్ రవీందర్ యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లక్ష్మారెడ్డి కృష్ణయ్య నర్సింలు పెంటప్ప లక్మప్ప నర్సింలు నారాయణ గారు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల వద్దకు పాలన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్ సోమవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సార్ ఆదేశాల మేరకు, బంట్వరం మండలం పరిధిలోని బస్వాపురం గ్రామం లో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 01 లబ్ధిదారునికి చెక్కను పంపిణీ చేశారు. కాగా ఈడిగ్గి నర్సింలు గారి భార్య ఇందిరమ్మ కు సిఎంఆర్ ఎఫ్ చెక్కు 47500/- ఇవ్వడం జరిగింది. ఇందుకు గాను లబ్ధిదారు నర్సింలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి, సీఎం రేవంత్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ పార్టీకి ఋణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శకం రాములు మరియు బస్వపురం విలేజ్ ప్రసిడెంట్ పుల్లపల్లి పురుషోత్తం ఎన్ ఎస్ యు ఐ బంట్వరం మండలం ప్రసిడెంట్ రవీందర్ యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లక్ష్మారెడ్డి కృష్ణయ్య నర్సింలు పెంటప్ప లక్మప్ప నర్సింలు నారాయణ గారు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గంజాయి అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం...

**సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల : గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 50,000/- రూపాయల జరిమానా.

గంజాయి కేసులో నిందుతులకు శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, పోలీస్ అధికారులను,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్.

గంజాయి అక్రమ రవాణా కేసులో నిందుతులు వాడిచెర్ల జాన్ ప్రతాప్ రెడ్డి,గుమ్మడివెల్లి చంద్రశేఖర్ లకు 05 సంవత్సరాల జైలు శిక్ష ,ఒక్కొక్కరికి 50,000/- రూపాయల జరిమానా విధిస్తు సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు.

కేసు వివరాలు తూర్పు గోదావరి జిల్లా కి చెందిన వడిచెర్ల జాన్ ప్రతాప్ రెడ్డి, నాంపల్లి కి చెందిన గుమ్మడివెల్లి చంద్రశేఖర్ అనే ఇద్దరు వ్యక్తులు తేదీ:08-06-2020 రోజున వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లి ప్రాంతంలో గంజాయి రవాణా చేస్తున్నరన్న సమాచారం మేరకు వేములవాడ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3.5 కిలో ల గంజాయి స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి,అప్పటి వేములవాడ పట్టణ సీఐ వెంకటేష్ .

## : కాంగ్రెస్ పార్టీకి ప్రాణాలంటే పట్టింపు లేదు

### : కాంగ్రెస్ పార్టీకి ప్రాణాలంటే పట్టింపు లేదు

### స్థానిక బిజెపి ఎమ్మెల్యే ఎక్కడ?

### బ్రిడ్జి వెడల్పుకై బిఆర్ఎస్ ధర్నా

### సత్యమేవ జయతే - సిర్పూర్ కాగజ్ నగర్



సిర్పూర్ కాగజ్ నగర్ : కాంగ్రెస్ పార్టీకి ప్రజల ప్రాణాలంటే పట్టింపు లేదని,వారికి ప్రజల సంక్షేమం కంటే ఎన్నికలే ముఖ్యమని అన్నారు. ఎస్.ఎల్.బి.సి ప్రమాదంలో 8 మంది ప్రమాదంలో ఉంటే ముఖ్యమంతి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు.మరో పక్క రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అమెరికాలో ఎంజాయ్ చేస్తున్నారన్నారు. ఈ రోజు కాగజ్ నగర్ నుండి ఇతర మండలాలకు వెళ్లే ప్రధాన రోడ్డుపై ఇరుకైన వంతెన వెడల్పు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇరుకైన వంతెన వల్ల నెలకు రెండు మూడు ప్రమాదాలు జరుగుతున్నాయని,ఎవరో ఒకరు చనిపోతున్నారని,అయినా ప్రభుత్వం,ఎమ్మెల్యే,అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇరుకైన వంతెన వద్ద కనీసం రేడియం బోర్డులు,స్పీడ్ బ్రేకర్ లాంటివి కూడా ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.అంతేకాకుండా అందవెల్లి బ్రిడ్జి పదేళ్లయినా ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. సిర్పూర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నేటికీ అసంపూర్తిగానే ఉందన్నారు. ఇక్కడి పాలకులకు బిల్లులు ఎత్తడం ఒక్కటే తప్ప,పనులు పూర్తి చేయడం తెలియదన్నారు.

కేవలం 3,4 కోట్ల రూపాయలు కేటాయిస్తే,రెండు బ్రిడ్జిలను వెడల్పు చేయవచ్చన్నారు. 2.5 లక్షల కోట్ల బడ్జెట్ లో సిర్పూర్ ప్రజలకు కనీసం 10 కోట్లు కేటాయించలేరా అని ప్రశ్నించారు.

స్థానిక ఎమ్మెల్సీ దండె విఠల్ ప్రొసీడింగ్స్ తీసుకొస్తున్నారు కానీ పనులెందుకు చేయడం లేదని నిలదీశారు. కోనప్ప లాంటి వారంతా బిల్లులు తీసుకొని పనులు పూర్తి చేయడం మరిచారన్నారు.

ఇప్పటికైనా నెల రోజుల సమయంలో ఇరుకైన వంతెనను వెడల్పు చేసి,ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు. స్థానిక బిజెపి ఎమ్మెల్యే ఇతర ప్రాంతాల సమస్యల గురించి మాట్లాడుతారు గానీ సిర్పూర్ సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమస్యను పరిష్కరిస్తే, ఈ రోజు చనిపోయిన పిల్లలు బతికేవారని, ఎమ్మెల్యే లాగే ఒక డాక్టర్ అయ్యేవారని పేర్కొన్నారు.చనిపోయిన పిల్లల ప్రాణాలు ఎవరు తెచ్చిస్తారని, వారి తల్లితండ్రుల బాధను ఎవరు తీరుస్తారని ప్రశ్నించారు. చనిపోయిన పిల్లల తల్లిదండ్రులతో కలిసి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో ఈస్గాం,రాస్పెల్లి,కాగజ్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను మాఫీ కోసం రూ.లక్ష డిమాండ్.. ఏసీబీకి చిక్కిన బిల్ కలెక్టర్



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : ఆస్తి పన్ను మాఫీ కోసం రూ.లక్ష లంచం డిమాండ్ చేసిన జీహెచ్ఎంసీ బిల్ కలెక్టర్.. ఏసీబీ అధికారులకు చిక్కిన ఘటన రాజేంద్ర నగర్ పరిధిలో చోటు చేసుకుంది. ఇంటి ఆస్తి పన్ను పెంచకుండా ఉండేందుకు ఓ వ్యక్తి నుంచి రూ.లక్ష లంచం డిమాండ్ చేసి బిల్ కలెక్టర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఘటన రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయం పరిధిలో కలకలం రేపింది. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీలోని మైలార్‌దేవ్ పల్లి బిల్ కలెక్టర్ మధు ఓ వ్యక్తిని ఆస్తి పన్ను పెట్టకుండా చూస్తామని, అందుకు రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా బాధితుడు మల్లాడిదేవ్‌పల్లిలోని మహిపాల్ హోటల్ వద్ద రూ.45 వేలు బిల్ కలెక్టర్ మధు అసిస్టెంట్ రమేష్‌కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మధు, రమేష్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని నాంపల్లి ప్రత్యేక కోర్టులో ప్రవేశపెట్టారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అవ గాహన కలిగి ఉండాలి





### - కొండాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

సత్యమేవ జయతే- కొండాపూర్ సైబర్ నేరాలపై విద్యార్థులు అవ గాహన కలిగి ఉండాలని కొండాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కొండాపూర్ మండలంలోని తొగరుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలు పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కొండాపూర్ ఎస్ఐ హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతు న్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతు న్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.మహిళలు, చిన్న పిల్లలపై నేరాలు ఎక్కువయ్యాయన్నారు. విశృంకల పాశావికమైన ఆలోచనల విధానాల వలన ఇటువంటివి చోటు చేసుకుంటున్నా యని, వీటి కట్టడికి చట్టాల ద్వారానే కాక మానవుల మనస్సుల్లో మార్పు రావాలన్నారు.

## అర్థ సుధాకర్ రెడ్డి ఇంటికి తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



సత్య మేవ జయతే -వికారాబాద్ టౌన్.వెన్నెముక్క సమస్యతో బాధపడుతున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ని యోగ క్షేమాలు తెలుసు కున్న తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇంటికి వెళ్లి ఆయన యోగ క్షేమాలు తెలుసుకున్నారు. స్పీకర్ వెంట డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్ మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ తది తరులు పాల్గొన్నారు

## : ప్రజా వాణి పిర్యాదులను వెంటనే పరిష్కరిచండి

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.ప్రజా వాణి కి వచ్చే పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరిచాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సోమవారం వికారాబాద్ కలెక్టర్ ఆయన అధికారులతో కలిసి సమావేశ మందిరంలో ప్రజావాణి ఫిర్యాదులను తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 109 పిర్యాదులు వచ్చాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధికారులు పాలుగోనారు

మోదుగు ఆకులే కాదు మోదుగు కాడలు, కొమ్మలను సైతం హిందువులు పూజా కార్యాక్రమాల్లో ఉపయోగిస్తారు. ఇంటిలో చెడు పోయి మంచి జరగాలని కోరుకుంటూ చేసే యజ్ఞాలు, యాగాలు, హోమాల్లో పూజారులు ముఖ్యంగా ఎండిపోయిన మోదుగు కొమ్మలను విరిచి కాలుస్తారు.వాటి ద్వారా వచ్చే పొగ ఇంట్లో వుండే చెడును సంహరించి మంచి కలిగిస్తుందని హిందూ సంప్రదాయాల్లో నమ్ముతారు.మోదుగు చెట్టుకు పూసే పువ్వును మోదుగు పువ్వు అంటారు. ప్రతియేటా హోలి పండుగకు ముందుగా ఈ పువ్వు చెట్లకు పూస్తుంది. ఈ పువ్వులను హిందువులు ఎంతో పవిత్రమైన పువ్వుగా చూస్తారు. అడవుల్లో, మైదానాల్లో వుండే ఈ చెట్లకు పూసే పువ్వులు ఒకరకమైన సువాసతోపాటు అందంగా వుంటాయి.ముదురు నారింజ రంగులో కనిపించే ఈ పువ్వులను చూస్తే మనసు ఉప్పొంగిపోతుంది. మోదుగు పువ్వులు అంటే పరమశివుడికి యెంతో ప్రీతి.అందుకే శివాలయాల్లో పూజలు చేసే క్రమంలో పూజారులు మోదుగు పువ్వులను శివుడికి సమర్పిస్తుంటారు. అంతేకాదు మోదుగు పువ్వులో వచ్చే కొద్ది పాటి నీటి బిందువులను సైతం శివుడికి ప్రీతిపాత్రంగా భావిస్తారు.ఇక మోదుగు పువ్వులకు హోలీ పండుగకు విడదీయరాని బంధం ఉంది. కొన్నేళ్ళ క్రితం హోలీ పండుగ వస్తుందంటే, వారం రోజుల ముందుగానే పిల్లలు,యువకులు మోదుగు పువ్వులను తీసుకొచ్చి నీటిలో నానబెట్టేవారు.తర్వాత రేపు హోలీ పండుగ అనగా బాగా ఉడకబెట్టేవారు.ఉడికిన తర్వాత వచ్చే రంగునీళ్లను చల్లారిన తర్వాత సీసాల్లో, డబ్బాల్లో నింపుకునేవారు. హోలీ పండుగకు రసాయన రంగుల కన్నా మోదుగు పువ్వుల ద్వారా వచ్చే రంగునీళ్లను వాడడం వల్ల చర్మరోగాలు రావు.కానీ ఇప్పుడు మాత్రం చాలా వరకు హోలీ పండుగ రోజు మోదుగు పువ్వుల ద్వారా వచ్చే రంగునీళ్ళను వాడడం లేదు. రసాయన పదార్థాల తో తయారయ్యే రంగులను వాడుతున్నారు.దీని వలన, చాలా వరకు హోలీ పండుగ రోజు హోలీ ఆడి కంటిలో రంగులు పడేసుకోవడం, చర్మరోగాలకు గురికావడం జరుగుతుంది.ప్రకృతిలో చెట్టు.. పుట్టా.. అన్నీ కూడా మానవాళి మనుగడకు ఊతమిస్తున్నవే. జీవ వైవిద్యాన్ని కాపాడటంలోనూ అవి అంతే ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి. అయితే చెట్లు మానవాళికి స్వచ్ఛమైన గాలిని అందిస్తూ ఊపిరిలూదుతున్న విషయం అందరికి తెలిసిందే.అయితే ఆ చెట్టు ఒకటే కానీ పలు రకాలుగా మానవాళికి ఉపయోగపడుతూ చెట్లలోనే ప్రత్యేకతను కలిగి ఉంది. అదే మోదుగ చెట్టు. అడవులకు నెలవైన సంగారెడ్డి జిల్లాలోని అడవులలో విస్తారంగా ఈ మోదుగ చెట్లు కనిపిస్తాయి. పొలం గట్లపై, ఇతర ఖాళీ ప్రదేశాల్లో కూడా ఈ చెట్లు కనిపిస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో, రోడ్లకు ఇరువైపులా విస్తారంగా ఈ చెట్లు కనిపిస్తాయి. పట్టణాల్లో కూడా అక్కడక్కడ ఈ చెట్లు పెరుగుతున్నాయి. ఆ చెట్టు ఆకులు, కొమ్మలు, కాడలు, బెరడు,



వేర్లు, పూలు ఇలా అన్ని భాగాలు పలు రకాలుగా ఉపయోగపడతాయి. ఒక్కమాటలో చెప్పాలంటే అద్భుతమైన ఉపయోగాలు ఉన్నాయి. ఈ మోదుగ చెట్టుకు హిందూ సంప్రదాయంలోనూ విశిష్ట స్థానాన్ని కలిగి ఉంది.

అయితే ఆ చెట్టు ఒకటే కానీ పలు రకాలుగా మానవాళికి ఉపయోగపడుతూ చెట్లలోనే ప్రత్యేకతను కలిగి ఉంది. అదే మోదుగ చెట్టు. అడవులకు నెలవైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అడవులలో విస్తారంగా ఈ మోదుగ చెట్లు కనిపిస్తాయి. పొలం గట్లపై, ఇతర ఖాళీ ప్రదేశాల్లో కూడా ఈ చెట్లు కనిపిస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో, రోడ్లకు ఇరువైపులా విస్తారంగా ఈ చెట్లు కనిపిస్తాయి. పట్టణాల్లో కూడా అక్కడక్కడ ఈ చెట్లు పెరుగుతున్నాయి. ఆ చెట్టు ఆకులు, కొమ్మలు, కాడలు, బెరడు, వేర్లు, పూలు ఇలా అన్ని భాగాలు పలు రకాలుగా ఉపయోగపడతాయి. ఒక్కమాటలో చెప్పాలంటే అద్భుతమైన ఉపయోగాలు ఉన్నాయి. ఈ మోదుగ చెట్టుకు హిందూ సంప్రదాయంలోనూ విశిష్ట స్థానాన్ని కలిగి ఉంది.ఇలాంటి గుడి మరెక్కడా ఉండదు.. 4 నెలలు కనిపించదు, శివరాత్రి ముందు అద్భుతం!

ఇలాంటి గుడి మరెక్కడా ఉండదు.. 4 నెలలు కనిపించదు, శివరాత్రి ముందు అద్భుతం!

అయితే ఈ మోదుగ చెట్టు వేసవి కాలంలో ఆకులన్నీ రాలిపోయి బోసిపోయి ఉంటుంది. కానీ చెట్టుపై ఒక్క ఆకు లేకున్నా పూలు మాత్రం విరగబూసి కనువిందు చేస్తాయి. వీటినే మోదుగ పూలు అని, అగ్ని పూలు అని పిలుస్తారు. ఈ పూలు శివుడికి ఇష్టమైన పూవులని చెబుతారు. ముఖ్యంగా శివారాధనకు ఈ పూలనే ఉపయోగిస్తారు. ఈ పూలు వేసవి కాలంలో మాత్రమే పూస్తాయి. ఈ పూలను ఔషధాల్లో కూడా ఉపయోగిస్తారు. ఈ పూలను ఉడకబెట్టి వీటితో రంగులను కూడా తయారు చేస్తారు. ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజనులు సహజసిద్ధంగా ఈ మోదుగ పూలతో తయారు చేసిన రంగులతోనే హోళి ఆడతారు. ఇవే పూలను ఆరబెట్టి పౌడర్ గా కూడా మార్చి రంగులను తయారు చేస్తారు.

ఈ మోదుగ చెట్ల కొమ్మలను, కాడలను హోమంలోకి ఉపయోగిస్తారు. వీటినిహోమంలో కాల్చడం వలన వచ్చే పొగతో ఏవైనా దుష్ట శక్తులు ఉంటే తొలిగిపోతాయని భక్తుల నమ్మకం. అలాగే ఈ మోదుగ చెట్ల ఆకులతో విస్తర్లు కుట్టి కొందరు ఉపాధి కూడా పొందుతున్నారు. ఈ మోదుగ ఆకులతో కుట్టిన విస్తర్లలో భోజనం చేయడం వలన జీర్ణశక్తి పెరుగుతుందని, పైత్యం వంటివి తగ్గుతాయని చెబుతారు. ఈ మోదుగ గింజలు చర్మ వ్యాధులకు ఔషదంగా కూడా ఉపయోగపడతాయని చెబుతారు. మొత్తం మీద చెట్టు ఒకటే అయినప్పటి ఎన్నో రకాలు మనకు ఉపయోగపడుతోంది.

# ముగ్గురు హీరోలు తలో దారిలో..

# ఇంట్రెస్టింగ్‌గా తమిళనాడు పాలిటిక్స్..



తమిళనాట ఎన్నికలకు ఏడాది సమయం ఉంది.. అయితే అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.. ముగ్గురు బడా సినీ హీరోల వైఖరి ఇందుకు ప్రధాన కారణం.. సూపర్ స్టార్ రజనీకాంత్, విభిన్న కథానాయకుడు కమల్ హసన్, మాస్ హీరో విజయ్... ఈ ముగ్గురు ఒక్కో దారిలో ఉండడం ఇప్పుడు అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారడానికి కారణం అయ్యాయన్న టాక్ వినిపిస్తోంది. తమిళనాట రాజకీయాలను సినీ పరిశ్రమను వేరు చేసి చూడలేం.. %ఋఎఱశ్రీ చీఋఎబ్ౖరాశీశ్రీ్‌ఱఎం%: ముగ్గురు హీరోలు తలో దారిలో.. ఇంట్రెస్టింగ్‌గా తమిళనాడు పాలిటిక్స్.. %తమిళనాట ఎన్నికలకు ఏడాది సమయం ఉంది.. అయితే అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.. ముగ్గురు బడా సినీ హీరోల వైఖరి ఇందుకు ప్రధాన కారణం.. సూపర్ స్టార్ రజనీకాంత్, విభిన్న కథానాయకుడు కమల్ హసన్, మాస్ హీరో విజయ్%శా% ఈ ముగ్గురు ఒక్కో దారిలో ఉండడం ఇప్పుడు అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారడానికి కారణం అయ్యాయన్న టాక్ వినిపిస్తోంది. తమిళనాట రాజకీయాలను సినీ పరిశ్రమను వేరు చేసి చూడలేం. దశాబ్దాలుగా అక్కడ రుజువైన అనుభవాలెన్నో%శా% డీఎంకే ని దశాబ్దాలుగా బలమైన పార్టీగా నడిపిన శక్తిగా చెప్పబడే దివంగత కరుణానిధి మొదలు.. అంతటి కరుణానిధి తో విభేదించి సొంత పార్టీని స్థాపించి సక్సెస్ కొట్టిన అప్పటి సంచలన హీరో ఎం.జి.రామచంద్రన్.. కీలక బాధ్యతలు చేపట్టిన జయలలిత ఎంజీఆర్ మరణానంతరం పార్టీని లీడ్ చేసి దశాబ్దాన్నరకి పైగా పార్టీని సక్సెస్ చేయగలిగారు.. ఆ తర్వాత నటుడు విజయ్ కాంత్ కూడా పార్టీని స్థాపించి కొంతమేర తన ప్రభావం చూపగలిగారు.. అయితే దశాబ్దాలుగా సూపర్ స్టార్ రజినీకాంత్ కూడా నేరుగా రాజకీయాల్లోకి వస్తారని బలమైన చర్చ జరిగిన ఆయన మాత్రం రాజకీయాల్లోకి రాలేదు.

90వ దశకంలో డీఎంకేకి రజనీకాంత్ మద్దతు ఇచ్చిన సమయంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.. 2011లో రజనీకాంత్ ఏడీఎంకేకి ఓటు వేస్తూ ఉన్న దృశ్యాలు నిమిషాల్లో వైరల్ గా మారాయి.. ఆ ఎన్నికల్లో తన మద్దతు జయలలిత నేతృత్వంలోని ఏడీఎంకేకు ఇచ్చారన్న సంకేతాలు వెళ్లాయి.. అయితే రాజకీయంగా జయలలితతో నేరుగా రజనీకాంత్ కు ఎప్పుడూ విభేదాలు మాత్రమే చూసిన సందర్భాలు అనేకం ఉన్నాయి.. ఇద్దరి మధ్య చెప్పలేనంత వైరం అనేది ఎప్పుడు ఉండనే ఉండేది.. అవి తమిళనాడు మొత్తం తెలిసిన విషయమే.. 2017లో రజనీకాంత్ పొలిటికల్ ఎంట్రీ దాదాపు ఖాయమని వార్తలు వచ్చాయి అభిమానులతో వరుస సమావేశాలు కూడా జరిగాయి.. కానీ ఉన్నటువంటి రాజకీయాల్లోకి రావడం లేదని ఆయన ప్రకటించిన పరిస్థితిని కూడా చూశాం..

రజనీకాంత్ రాజకీయాల్లోకి రావడం లేదన్న ప్రకటన తర్వాత విజయ్ రాజకీయాల్లోకి వస్తారని చర్చ జరిగింది.. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లోకి రావడమూ జరిగింది. నటుడు విజయ్ ఏర్పాటు చేసిన టీవీకె సొంతంగా కూటమిని ఏర్పాటు చేస్తుందా లేదా ఉన్న బలమైన పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తుందా అన్నది ప్రస్తుతానికి క్లారిటీ లేదు.. కానీ మొత్తానికైతే మాత్రం రాజకీయాల్లో తానేంటో చూపించాలన్న కసితో మాత్రం విజయ్ రాజకీయం చేస్తున్నట్టు తాజా పరిస్థితులు చెబుతున్నాయి.

ఇక విజయ్ కంటే ముందే పార్టీని స్థాపించిన నుడు కమలహాసన్ 2021లో పోటీ చేసి సత్తా చాటలేదు.. అయినా ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో డీఎంకె కూటమికి కమలహాసన్ మద్దతు ఇచ్చారు.. డీఎంకే ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసింది. కమల్ హాసన్ కు డీఎంకే రాజ్యసభ అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.. త్వరలో ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల్లో తొలి స్థానం కమల్ కు ఇచ్చేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.. దీంతో డీఎంకెకి కమలహాసన్ దగ్గరగా ఉండడం అనేది క్లారిటీగా ఉన్న అంశం.ఇక నటుడు రజనీకాంత్ ఒకప్పుడు డిఎంకెకి మద్దతు ఇవ్వడం ఆ తర్వాత తాను వేసిన ఓటు ద్వారా ఏటీఎం కేకే మద్దతుగా ఉన్నానన్న సంకేతాలు ఇవ్వడం ఒకసారి తీవ్రంగా చర్చ జరిగింది. రెండింటికి మించి ప్రధాని నరేంద్ర మోడీతో రజనీకాంత్ కు మంచి సాన్నిహిత్యం ఉంది. ప్రస్తుతం తమిళనాడులో జయలలిత మరణం తర్వాత మూడు ముక్కలుగా చీలిపోయిన ఏడిఎంకేని ఒక తాటిపైకి తెచ్చి కూటమిగా ఏర్పాటు చేసి ఎలాగైనా తమిళనాడులో అధికారం దక్కించుకోవాలనేది బిజెపి వ్యూహంగా ఉంది.

ఈ క్రమంలోనే తాజాగా రజనీకాంత్ జయలలిత నివాసానికి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. జయంతి సందర్భంగా వెళ్లారని చెబుతున్నా.. జయలలిత భౌతికంగా ఉన్నప్పుడు ఎప్పుడూ ఇంటికి వెళ్ళని రజనీకాంత్ ఇప్పుడు వెళ్లడం.. జయలలిత మేనకోడలితో మాట్లాడి జయలలితకు నివాళు లర్పించడం అనేది ప్రస్తుతం రాజకీయంగా తీవ్రంగా చర్చ జరుగుతోంది. బిజెపి వేసుకున్న ప్లాన్ లో భాగంగా ఏడిఎంకేలో వివాదాలను దూరం చేసి అందర్నీ కలిపి బిజెపికి కలిసొచ్చేలా రజనీకాంత్ వ్యవహరిస్తున్నారా..? అన్న చర్చ కూడా జరుగుతోంది.

డీఎంకేకి సినీ పరిశ్రమ నుంచి`మలహాసన్.. ఇక నటుడు విజయ్ సొంతంగా పార్టీ ఏర్పాటు చేసుకోగా.. రజినీకాంత్ ను ఏడీఎంకే అనుకూలంగా మార్చుకుంటుందన్న డిస్కషన్ కూడా జరుగుతుంది.. తమిళనాడులో ముగ్గురు బడా సినీ హీరోలు తలోదిక్కుగా ఉంటున్న తాజా పరిణామాలు ఇటు తమిళనాడులో.. అటు జాతీయ రాజకీయాల్లో మోస్ట్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.

## ప్రజా సమస్యలపై కలెక్టర్ కు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్







యువ నాయకుడు రాజేందర్ గౌడ్ . సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్ వికారాబాద్ మున్సిపల్ లో మురుగు నీటితో రోగాల బారిన పడుతున్నారని అన్నారు. వికారాబాద్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి లతో బుగర్భ జలాలు కలుషితమవుతున్నాయని తద్వారా ఈ నీటిని ప్రజలు రోగాల బారి నుండి కాపాడాలి అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ స్పందించాలని సోమవారం వినతి పత్రం అందజేశారు.





వికారాబాద్ జిల్లా కోట్ మర్పల్లి లో దారుణ హత్య చేసిన గుర్తుతెలియని వ్యక్తులు. సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్. వికారాబాద్ జిల్లా కోట్ మర్పల్లి జరిగింది.

ఓ వృద్ధురాలీ ను చంపేసి ఆమె మెడలో ఉన్న బంగారం తీసుకొని బావి లో పడేసిన గుర్తుతెలియని దుండగులు.కోసం పోలీసులు గాలిస్తున్నారు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈ దారుణానికి తెగబడ్డ దొంగలు పడ్డారు డాగ్ స్క్వాడ్ బృందాలు పరిశీలించారు సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేసిన పోలీసులు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .



**సత్యమేవ జయతే – కరీంనగర్** కరీంనగర్ : తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు ముఖ్యమంత్రి వస్తున్న సంధర్భంగా మాలలను ముదాస్తూ అరెస్టు చేయడం చాలా బాధా కారమ్


తెలంగాణలో కులగన జనాభా ప్రతి పదికన 2023 ఎస్సీ రిజర్వేషం 20% పెంచాలి. వర్గీకరణ చేయాలి అనుకుంటే మలాలా మలాలా ఊప కులాల జనాభా ప్రతి పధికన మాదిగ మాదిగల ఊప కులాల ప్రతి పథికన చట్టపథం గా న్యాయబద్ధంగా పార్లమెంటు లో 341 జో ప్రకారం గా అమలు చేయాలని మాట్లాడుతు.....!

సోమవారం రోజున ఉదయం 10.00 గంటలకు మన్నెంపల్లి గ్రామములో లీఎండీ %ంఱ% ముందస్తు అరెస్టు తో మేడి అంజయ్య లీఎండి పోలీసు స్టేషన్ కి తీసుకువచ్చారు. సాయంత్రం ముఖ్యమంత్రి వెళ్ళిపోయేదగా వదిలిపెట్టడం లేదు ఆయన అన్నారు

## కొప్పల్ టు కొండాపూర్

## విస్తారా ఎన్జీవో కు స్వాగతం పలికిన సిఆర్పిఎఫ్ కన్వీనర్ గాజుల కృష్ణ రెడ్డి

## కొండాపురం



సత్యమేవ జయతి/ గద్వాల : కేటి దొడ్డిఈ రోజు కర్ణాటక నుండి విస్తారా ఎన్జీవో జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం కొండాపురం గ్రామానికి ఫీల్డ్ విజిట్ చేయడం జరిగింది. సిఆర్పిఎఫ్ మదర్స్, యూత్ కమిటీలు బాలల హక్కుల కోసం పనిచేస్తున్న విధానాన్ని మరియు రిమీడియట్ బోధన విధానాన్ని హెచ్ఎం గోపాల్ మరియు ఎంఈఓ వెంకటేశ్వరరావు మరియు ఉపాధ్యాయులతో సమావేశం అయ్యి, రెమిడీయల్ తరగతి బోధన విధానాన్ని హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు వివరించడం జరిగింది. అదేవిధంగా కిశోర బాలికలు, జెండర్ కమిటీ ల గురించి మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఎం వి ఎఫ్ ఆఫీసులో కోర్ స్టాఫ్ తో మాట్లాడటం జరిగింది. ఈ ఫీల్డ్ విజిట్లో ప్రాజెక్టు కోఆర్డినేటర్ నాసర్, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఆఫీసర్ మాల , శోభ, ధర్మరాజు, మంజుల, బస్వారాజ్ పాల్గొన్నారు.

# స్వల్ప అనారోగ్యంతో అస్వస్థతకు గురైన





వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ. అర్ధ.సుధాకర్ రెడ్డి గారిని ఈరోజు వారి నివాసంలో పరామర్శించిన తెలంగాణ శాసనసభ సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మరియు వారితోపాటు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీసీబీ డైరెక్టర్ శ్రీ. %చీ% కిషన్ నాయక్ గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ %ఎ%. సత్యనారాయణ గారు పరామర్శించడం జరిగింది.

# మూలమాడలో సిసి రోడ్ల నిర్మాణం

**- భీమ్ భరత్ సహకారం మరువలేనిది**

**- 5 లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో సిసి రోడ్లు**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిన్నారం యాదయ్య**

**సత్యమేవ జయతే, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని మూలమాడ గ్రామంలో 5 లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశామని మూలమాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిన్నారం యాదయ్య అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిన్నారం యాదయ్య అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ ఆధ్వర్యంలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నిధులను మంజూరు చేసి అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మూలమాడ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని అన్నారు. గ్రామంలో ఐదు లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. గ్రామంలో ఏటిగడ్డ శంకర్ రెడ్డి ఇంటి నుండి పడమటి గోపాల్ రెడ్డి ఇంటి వరకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి సిద్ధలూరు నీలేష్ రెడ్డి ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశామని అన్నారు. భవిష్యత్తులో గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని అన్నారు.

# ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్







**సత్యమేవ జయతే -సంగారెడ్డి :**కౌలంపేట్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి 17వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గోశిక అనసూయ వెంకటేశం, గోశిక ఉజ్వల రాజశేఖర్, గోశిక లయ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శ్రీవారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ఎమ్మెల్యే గారిని శేష వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతితో ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో మాజీ CDC చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పిటిసి కొండల్ రెడ్డి, చిక్కుల మల్లేశం, డాక్టర్ శ్రీహరి, శంకర్ గౌడ్, జలంధర్, శ్రీకాంత్,

# బయోటెక్నాలజీ రంగంలో అగ్రశ్రేణి సంస్థ ఆమ్‌జెన్ ఇండియా






**- రాష్ట్ర సీఎం ఏ రేవంత్ రెడ్డి**




ఫెసిలిటీ సెంటర్‌ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు. గత ఆగస్టులో అమెరికా పర్యటించిన సందర్భంగా ఆమ్‌జెన్ (ఏ%ూఎస్త్రవఅ%) తో ప్రభుత్వం ఒప్పందం చేసుకోగా, తాజాగా మాదాపూర్‌లో ఆమ్‌జెన్ ఇండియా ఫెసిలిటీ సైట్ ను ప్రారంభించింది.

- ఆమ్‌జెన్ ఇండియా ఫెసిలిటీ సైట్‌ను ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన బయోటెక్నాలజీ కంపెనీల్లో ఒకటైన ఆమ్‌జెన్ తన మొట్టమొదటి అభివృద్ధి కేంద్రాన్ని హైదరాబాద్‌లో స్థాపించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.

- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు గారితో కలిసి గత ఆగస్టులో శాన్‌ఫ్రాన్సిస్కోలో ఆమ్‌జెన్ ఆర్ అండ్ డీ సెంటర్‌ను సందర్శించినప్పుడు సైంటిఫిక్ ఇన్నొవేషన్, రీసెర్చ్, బయో టెక్నాలజీ, ఫార్మా ఆవిష్కరణలలో కంపెనీ నిబద్ధతను గమనించామని చెప్పారు.

- ఆమ్‌జెన్ హైదరాబాద్ రావడంతో బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ఇన్నొవేషన్, టెక్నాలజీ హబ్‌గా నగరం మరింత బలపడిందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం లైఫ్‌సైన్సెస్, ఫార్మా, బయోటెక్నాలజీ రంగాల్లో ముందంజలో ఉందన్నారు. ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంలో ఎదగడం, ప్రపంచంలో చైనా ప్లస్ వన్ గమ్యస్థానంగా హైదరాబాద్‌ను ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాల్లో ఒకటిగా మార్చాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

- ఆమ్‌జెన్ భవిష్యత్తులో మరింత పురోభివృద్ధి సాధించడానికి అవసరమైన సహకారాన్ని అందించడానికి తెలంగాణ కట్టుబడి ఉందని చెప్పారు.

పరిశోధనా రంగంలో, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, అకడమిక్ భాగస్వామ్య రంగాల్లో ఆమ్‌జెన్ మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి గారు కోరారు.

- ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు గారితో పాటు ఆమ్ జెన్ చైర్మన్, సీఈవో రాబర్ట్ ఎ. బ్రాడ్వే , హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ గారు, ఆమ్‌జెన్ సీనియర్ వైస్-ప్రెసిడెంట్ డెరిక్ మిల్లర్ గారితో పాటు ఇతర ముఖ్యులు ప్రసంగించారు.

# రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంపై విద్యా కమిషన్ రూపొందించిన నివేదికను అందజేసిన అనసూయ మురళి



**సత్యమేవ జయతే- హైదరాబాద్:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారికి అందజేసింది. కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి గారు, సభ్యులు ప్రొ. పీఎల్ విశ్వేశ్వరరావు గారు, చారగొండ వెంకటేష్ గారు, జ్యోత్స్న శివారెడ్డి గారు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి గారిని కలిసి నివేదికను అందజేశారు.

- ప్రీప్రైమరీ నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు సాంకేతిక విద్యతో పాటు సమగ్ర విద్యా విధానాన్ని రూపొందించేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయగా, కమిషన్ ప్రస్తావించిన అంశాలపై ముఖ్యమంత్రి గారు సమీక్షించారు.

- రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలను సభ్యులు ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులు, పాఠశాల నిర్వహణ సమస్యలను సీఎంగారి వివరించారు.

- విద్యా విషయాల్లో అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయడంతోపాటు, విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు.

# ఈనెల 28న ఢిల్లీలో జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయండి

**బిబి గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్**



**సత్యమేవ జయతే -పుల్కల్ :** భారతదేశంలో 15 కోట్ల జనాభా గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి భారత దేశ రాజధాని ఢిల్లీలో ఈనెల 28న కర్ణాటక చించోలి మాజీ ఎంపీ ఉమేష్ జాదవ్ గారి ఆధ్వర్యంలో జరిగే మహా బోగ్ బండర్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమనికి బంజారా గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ సోమవారం నాడు నారాయణ ఖేడ్ లో నిర్వహించిన సమావేశంలో అన్నారు ఈ కార్యక్రమంలో కొండాపూర్ మాజీ ఎంపీటీసీ రాజు నాయక్, బంగారు రాజు నాయక్,గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు జాదవ్ శివాజీ నాయక్, మచ్చేందర్ రాజు నాయక్,ఆకేష్ నాయక్, పర్ లాల్, తదితరులు లు పాల్గొన్నారు

# జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవలు





**సత్యమేవ జయతే -సంగారెడ్డి :** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవలుభాగంగా జిల్లా పరిషత్ కార్యాలయం లో కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆడపిల్ల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అధికారులు ఆడపిల్లలను చదివించాలి, రక్షించాలి, ఎదగనివ్వాలి, బ్రతికనివ్వాలి అనే ఉద్యేషం తో జిల్లా పరిషత్ కార్యాలయం లో మొక్కలు నాటారు ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి ,డిప్యూటీ సీఈవో స్వప్న ,జిల్లా సమన్వయకర్త పల్లవి,కార్యాలయం సిబ్బంది,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్ గన్ న్యూస్ ప్రతినిధి కంగ్టి ఫిబ్రవరి 24 దళితుల ను బానిసలుగా చూస్తున్న కాంగ్రెస్ పార్టీ

**- రాష్ట్రంలో ఎక్కడ లేని రాజకీయ అణచివేత,కుల వివక్షత నారాయణఖేడ్ లో తీవ్రంగా ఉంది**

**- ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ అలిగే జీవన్ డిమాండ్.**



**సత్యమేవ జయతే/ నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సి సామాజిక వర్గానికి రిజర్వు అయినా కారణంగానే ఏండ్లు గడుస్తున్నా భర్తీ చేయడం లేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ అలిగే జీవన్ ఆవేదన వ్యక్తం చేశారు . ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి లకు ఎస్సి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి వీళ్ళ పక్కన కూర్చోవడం వీరికి ఇష్టం లేదు.ఎస్సి కులాన్ని ఎక్కడ ఉంచాలో అక్కడే ఉంచాలనే కుల వివక్షత. నియోజకవర్గం లో దళితుల ను రాజకీయంగా అణచివేయడం వివక్షత లో భాగమే కాబట్టి, దళితులపై కుల వివక్ష చూపిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే లపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గలలో మార్కెట్ కమిటీ చైర్మన్ లను నియమిస్తే నారాయణఖేడ్ లో మాత్రం నియమించలేదు.జనాభా దమాషా ప్రకారం మాదిగ సామాజిక వర్గం జనాభా దాదాపు యాభై వేలు ఉన్నది. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే స్థానిక ఎన్నికలలో మాదిగల సత్తా కాంగ్రెస్ పార్టీకి రుచి చూపిస్తామని అలిగే జీవన్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఏ శ్రీనివాస్ కొద్దిసేపటి క్రితం గుండెపోటుతో మృతి



**సత్యమేవ జయతే- తెలంగాణ:** డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గారి వ్యక్తిగత సహాయకులు పిఏ శ్రీనివాస్ గారు కొద్దిసేపటి క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది వారి యొక్క అకాల మరణం వార్త విని ఎంతో చింతిస్తున్నాను వారికి వారి కుటుంబానికి సత్యమేవ జయతే దినపత్రిక ద్వారా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం.

## నార్సింగి గోదాంలో అగ్ని ప్రమాదం.. పక్క అపార్ట్‌మెంట్‌లో

# నాలుగు ఏసీలు, రెండు కార్లు దగ్ధం



**సత్యమేవ జయతే -నార్సింగి నార్సింగి :** నార్సింగిలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. జనావాసాల మధ్య ఏర్పాటైన ఫర్నీచర్ గోదాంలో చెలరేగిన మంటలు చుట్టుపక్కల ఉన్న నివాసితుల ఇళ్లకు కూడా వ్యాపించింది. దీంతో ఇళ్లలోని సామగ్రి కూడా దగ్ధమైంది. విద్యుత్ శాఖ, మున్సిపల్, అగ్నిమాపక శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు దుమ్మెత్తిపోస్తున్నారు. గత కొన్నాళ్లుగా జనావాసాల మధ్యలో ఫర్నిచర్ గోదాంలను ఏర్పాటు చేయవద్దంటూ మున్సిపాలిటీ, విద్యుత్‌శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకుండా అనుమతులను ఇవ్వడంతోనే ఈరోజు తమ ప్రాణాలమీదకు వచ్చిందంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మణికొండ గీతాంజలి పాఠశాల సమీపంలోని మలేషియా సోఫా సెట్ ఫర్నిచర్ గోదాంలో విద్యుత్ షాక్‌తో సోమవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఫర్నీచర్ గోదాంలో ఎగిసిపడిన మంటలు కాస్త.. పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్లకు కూడా వ్యాపించాయి.

దీంతో అపార్ట్‌మెంట్‌లోని నాలుగు ఏసీ కంప్రెషర్లు, పార్కింగ్‌లో ఉన్న రెండు కార్లు మంటల్లో కాలిపోయాయి. జనావాసాల మధ్యలో ఫర్నిచర్ గోదాంలు ఏర్పాటు చేయవద్దంటూ గతంలో మణికొండ మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకుండా డబ్బులు తీసుకుని అనుమతులు ఇవ్వడంతో ఇలాంటి పరిస్థితులు దాపురించాయని స్థానిక మహిళలు మండిపడుతున్నారు. ఇదే ప్రమాదం రాత్రిపూట జరిగితే ప్రాణాలు పోయేవంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాన్ని గమనించిన నిర్వాహకులు అక్కడ నుంచి పరారయ్యారని, నిర్వాహకులపై, భూమి యజమానులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**గంట తర్వాత వచ్చిన అగ్నిమాపక బృందం**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటన విషయం తెలిసిన గంట తర్వాత అగ్నిమాపక సిబ్బంది రావడంతో అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఫర్నిచర్ గోదాం వరకు ఫైర్ ఇంజన్ రావడానికి కూడా రహదారి సక్రమంగా లేకపోవడంతో సమస్య తలెత్తిందని స్థానిక ప్రజలు ఆరోపించారు. పక్కనే నిర్మించిన అపార్టుమెంటు సైతం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడంతో ఆస్తి నష్టం జరిగింది. సమయానికి ఫైరింజన్ రాలేకపోవడంతో అధికంగా ఫర్నీచర్ వస్తువులు కాలిబూడిద అయ్యాయని స్థానికులు చెబుతున్నారు.

**నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం:**
**నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి**

జనావాసాల మధ్యలో ఏర్పాటు చేసిన ఫర్నీచర్ గోదాం నిర్వాహకులతో పాటు భూ యజమానిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు.

స్థానికుల నుంచి అభ్యంతరాలు ఉంటే గోదాంలు ఏర్పాటు చేయవద్దని ఆయన సూచించారు. ఇదే ప్రమాదం రాత్రిపూట జరిగితే ప్రమాద తీవ్రత భారీగా ఉండేదని ఇన్‌స్పెక్టర్ అన్నారు. నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇకపై ఏర్పాటైయ్యే ఫర్నిచర్ గోదాంలకు సరియైన అనుమతులు లేకపోతే సీజ్ చేసేందుకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

# ప్యారనగర్ - నల్లవల్లి డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలి

- డంపింగ్ యార్డ్‌తో ప్రజల బతుకులు విధ్వంసం అయ్యే ప్రమాదం
- పర్యావరణ రైతులుకు, ప్రజలకు హాని చేస్తూ ప్రజాభిప్రాయానికి భిన్నంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. - GHMC డిపిఆర్ రిపోర్ట్ బయట పెట్టాలి
- కలెక్టరేట్ ఏఓ పరమేశ్ గారికి సిపిఎం ఆధ్వర్యంలో మెమొరాండం - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్



**సత్యమేవ జయతే-పేరానగర్ - నల్లవల్లి :** డంపింగ్ యార్డ్ వెంటనే రద్దు చేయాలని పర్యావరణానికి రైతులకు ప్రజలకు హాని కలిగించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు..

ప్యారానగర్ - నల్లవల్లి డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని ఈరోజు జిల్లా కలెక్టరేట్ ఏవో పరమేష్ గారికి సిపిఎం ఆధ్వర్యంలో మెమొరాండం ఇవ్వడం జరిగింది..

ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ నల్లవల్లి ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ తో 14 గ్రామాల ప్రజల బతుకులను విధ్వంసం సృష్టిస్తదని అన్నారు.. డంపింగ్ యార్డ్ తో పర్యావరణం ప్రకృతి పశువు సంపదను జంతు జలం గాలి మనుషుల జీవితాలను పూర్తిగా కలుషితం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యహవరించడం సరైనది కాదు అన్నారు.. జిహెచ్ఎంసి రాంకీ ప్రైవేట్ సంస్థకు ప్రయోజనం కోసమే ప్రజల ప్రాణాలను పణంగా పెడుతుందనే అన్నారు. జిహెచ్ఎంసి డిపిఆర్ రిపోర్టును బయటపెట్టాలని డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి చెత్త డంపింగ్ యార్డ్ ప్రజలకు నష్టం లేకుండా పర్యావరణానికి నష్టం లేకుండా జనావాసాలకు దూరంగా పెట్టేందుకు ప్రభుత్వం పరిశీల చేయాలని అన్నారు డంపింగ్ యార్డ్ రద్దు కోసం ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారని వారికి సిపిఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రజలు పోరాడాలని అన్నారు..

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి కృష్ణ సిపిఎం నాయకులు ప్రభు తదితరులు పాల్గొన్నారు..

## రంజాన్ మాసంలో ముస్లింలకు ఇబ్బందులు తలెత్తకుండా

# అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి




### - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



**సత్యమేవ జయతే -సంగారెడ్డి :** రంజాన్ మాసంలో తాగు నీటి సమస్య, పవర్ సరఫరా అంతరాయం , పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి.
లిమున్సిపాలిటీలలో కమిషనర్లు, గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు ఎంపీవో లు,ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షించాలి. జిల్లా అధికారులతో కలెక్టర్ ఎస్పీల సమీక్ష.

ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ ఉపవాస దీక్షలు మార్చ్ 02, 2025 నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా ముస్లింలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మార్చ్ 02, 2025 నుండి రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , ఎస్పీ రూపేష్, ముస్లీమ్ మైనార్టీ పెద్దలు , జిల్లా అధికారుల తో కలిసి రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా ముస్లీమ్ మైనార్టీ పెద్దలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారికి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరా సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఈద్గాలు మసీదులు ఉన్న ప్రాంతాలలో వెంటనే శానిటేషన్ పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలు , పట్టణాలు లో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం అధికారులు మిషన్ భగీరథ అధికారులు అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. పైప్ లైన్ లీకేజీలను గుర్తించి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లకు వెంటనే అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈద్గాలు, మసీదు లు ఉన్న ప్రాంతాలలో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన రకాల చర్యలు చేపట్టాలన్నారు. ద
దోమలనివారణకు గ్రామాలు , పట్టణాలలో ఫాగింగ్ చేయాలనీ అన్నారు, తాగునీటి సమస్య ముందుగానే గుర్తించి పరిష్కరించాలని , పైపులైన్ మరమత్తులు ఉంటె అట్టి విషయాన్ని ప్రజలకు ముందుగా తెలియజేయాలని మిషన్ భగీరథ్ అధికారులను , మునిసిపల్ అధికారులను ఆదేశించారు . వంటగ్యాస్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరా సఖ అధికారులను ఆదేశించారు .ఈద్గాలు ,మసీదు ప్రాంతాలను శుభ్రపరచాలని రంజాన్ మాసంలో రాత్రి సమయాలలో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు . పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవసరమైన నిఘా ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటన జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో, గ్రామీణ ప్రాంతాలలో ఇఫ్తార్ విందులు జరిగే ప్రదేశాలలో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన పెద్ద డస్ట్ బిన్లను ఏర్పాటు చేసి వెంటనే చెత్తను తొలగించేలా మున్సిపల్ ,పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకొని శానిటేషన్ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు . ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగిన ప్రభుత్వం తరఫున అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ రూపేష్ , అదనపు ఎస్పీ సంజీవ్ రావు , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి దేవుజా, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా , ముస్లీమ్ మతపెద్దలు జిల్లాలోని ఆర్ డి ఓలు, వివిధ మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు , ఎంపీవోలు , జమైత్ ఉల్మ ప్రెసిడెంట్ ముఫ్తి అస్లాం సుల్తాన్ సాహెబ్ , శుభా నషా వా ఇషాత్ జమాతే ఇస్లామీ హింద్ ఇంచార్జ్ అథెర్ మొహియుద్దీన్ షాహిద్ సహాబ్ , ఇషాత్ జమాతే ఇస్లామీ సభ్యులు షేక్ మెహబూబ్ , నుమయిందా కౌన్సిలర్ %డ% జనరల్ సెక్రెటర్ %వీ×వీ% యాకూబ్ సాహెబ్ , అబ్దుల్ మన్నన్, ముస్లీమ్ మైనార్టీ పెద్దల, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గోన్నారు .

# ఫ్లాష్.. ఫ్లాష్.. ఫ్లాష్..



भारत निर्वाचन आयोग
Election Commission of India

निर्वाचन सदन
NIRVACHAN SADAN
अशोक रोड, नई दिल्ली- 110001
ASHOKA ROAD, NEW DELHI-110001

No. ECI/PN/185/2025 Dated: 24th February, 2025

PRESS NOTE

Sub:- Biennial Elections to the Legislative Councils of Andhra Pradesh and Telangana by the Members of Legislative Assembly (MLAs) to fill the seats of members retiring on 29.03.2025-reg.

The term of office of 10 members of Legislative Councils of Andhra Pradesh and Telangana elected by the Members of respective Legislati e Assemblies (MLAs) is due to expire on their retirement on 29.03.2025 as per the following details: -

ANDHRA PRADESH

| S. No | Name of Member | Date of Retirement |
|---|---|---|
| 1. | Krishna Murthy Janga (vacant w.e.f. 15.05.2024) | 29.03.2025 |
| 2. | Duvvarapu Rama Rao | |
| 3. | Parchuri Ashok Babu | |
| 4. | B. Tirumala Naidu | |
| 5. | Ramakrishnudu Yanamala | |

TELANGANA

| | | |
|---|---|---|
| 1. | Mohd. Mahmood Ali | 29.03.2025 |
| 2. | Satyavathi Rathod | |
| 3. | Seri Subash Reddy | |
| 4. | Mallesham Yegge | |
| 5. | Mirza Riyazul Hassan Effendi | |

2. The Commission has decided to conduct above mentioned biennial elections to the Legislative Councils of Andhra Pradesh and Telangana by Members of respective Legislative Assemblies in accordance with the following programme:-

| S. No. | Events | Dates |
|---|---|---|
| 1. | Issue of Notification | 03rd March, 2025 (Monday) |
| 2. | Last Date of making nominations | 10th March, 2025 (Monday) |
| 3. | Scrutiny of nominations | 11th March, 2025 (Tuesday) |
| 4. | Last date for withdrawal of candidatures | 13th March, 2025 (Thursday) |
| 5. | Date of Poll | **20th March, 2025 (Thursday)** |
| 6. | Hours of Poll | 09:00 am- 04:00 pm |
| 7. | Counting of Votes | 20th March, 2025 (Thursday) at 05:00 pm |
| 8. | Date before which election shall be completed | 24th March, 2025 (Monday) |

1

తెలుగు రాష్ట్రాల్లో మరో ఎన్నికలకు మోగిన నగారా..
ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల కమీషన్..
తెలంగాణ ఐదు, ఏపీ లో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ విడుదల..
తెలంగాణ /ఆంధ్ర ప్రదేశ్
మార్చి 29న ముగియనున్న ఐదుగురు ఎమ్మెల్సీల పదవి కాలం..
మార్చి మూడున నోటిఫికేషన్, అదే రోజున నామినేషన్ ప్రక్రియ ప్రారంభం..
మార్చి 10 వరకు నామినేషన్లు
మార్చి 11న స్క్రూట్ని
మార్చి 20న పోలింగ్.. అదే రోజు కౌంటింగ్..లి
18మంది ఎమ్మెల్యేలకు ఒక ఎమ్మెల్సీ స్థానంకు పోటీ.
సంఖ్యా పరంగా తెలంగాణ4, టీఆర్ఎస్ 1 స్థానం గెలిచే అవకాశం..
మహుమూద్ అలీ, సత్యావతి రాథోడ్, సుభాష్ రెడ్డి, ఎగ్గం మల్లేష్, హసన్ మీర్జా ఎమ్మెల్సీలకు ఈనెల 29తో ముగియునున్న పదవులు..

# మల్లేపల్లి గ్రామంలో ఓటర్ టూ ఓటర్ ప్రచారం నిర్వహించిన నరేన్ దేశ్ పాండే







**సత్యమేవ జయతే -సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామం ప్రచారంలో భాగంగా ఉమ్మడి మెదక్ కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ పట్టభద్రుల బిజెపి %మీాజ% అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి గారికి మరియు ఉపాధ్యాయుల అభ్యర్థి మల్కా కొమరయ్య గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసనమండలి లో గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రశ్నించే వారికి పట్టం కట్టాలని పిలుపునిచ్చిన B.J.Y.M రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌ! శ్రీ! నరేన్ దేశ్ పాండే గారు ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నవీన్ అరుణ్ మహేష్ శివ గ్రాడ్యుయేట్ మేధావులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కనబడుటలేదు

**సత్యమేవ జయతే- పుల్కల్ :**



**పేరు.ప్రేమల గ్రామం.గోంగ్లూరు**
**పుల్కల్ మండలం .**
**తేది 18-02-2025 నుండి**
**కనబడుతలేదు. దయచేసి**
**ఎవరికైనా కనబడినచో ఈ క్రింది**
**నంబర్లకు ఫోన్ చేసి**
**తెలియజేసినచో వారికి తగిన**
**పారితోషికం ఇవ్వబడును.**
**7330605146.**
**9948609531.**
**9912833285**


# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - డిఆర్డిఓ కి వినతి పత్రం



**సత్యమేవ జయతే రెడ్డి :** జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిఆర్డిఓ రాధా రాణి కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్ మాట్లాడుతూ మనవి చేయునది ఏమనగా రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయి. అనేక ఓడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారు. చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయి అని అన్నారు. టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యదర్శి సీలంకోటి సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ సోమవారం రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది అని. అందులో భాగంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు: 1). ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలి. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలి. 2). కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి. ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలి. జర్నలిస్తుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలి. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలి. 3). కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైంది. ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసింది. వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలి. 4) ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలి. 5). రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి. ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శిలు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఉపాధ్యక్షులుమేకల కృష్ణ. పబ్బతి సంతోష్, మణికొండ బస్వరాజ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలియా నవీన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులుఎం. శరత్ బాబుసంగారెడ్డి డివిజన్ అధ్యక్షులుఎన్. రాజు గౌడ్‌డివిజన్ కార్యదర్శి,సిహెచ్. రాజు,పటాన్ చెరు డివిజన్ అధ్యక్షులు బాధిని శ్రీనివాస్,డివిజన్ కార్యదర్శి కొత్తకొండ సత్యం,సభ్యులు, నరేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, దేవదాస్, రవి, అనిల్, వీరేశం, అనిల్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళాకు వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదంలో కన్ను మూసిన ఇరిగేషన్ డీఈ వెంకటరామిరెడ్డి దంపతులు.



**సత్యమేవ జయతే -నాల్కల్ :** వీరి స్వస్థలం న్యాల్కల్ మండలం. సంగారెడ్డి పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు..

వారి మృతికి తీవ్ర సంతాపం... కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. డెడ్ బాడీలను స్వస్థలానికి తేచ్చే ఏర్పాట్లు ప్రభుత్వం చేయాలి... - సిపిఎం


# ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారులు / కలెక్టర్ క్రాంతి వల్లూరు.



**సత్యమేవ జయతే -సంగారెడ్డి :** ఈనెల 27వ జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం సంగారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఎంతమంది ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12 ద్వారా 74 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేశారని పోస్టల్ బ్యాలెట్ పేపర్ నోడల్ అధికారి బాలరాజు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 8 మహిళలు , 66 మంది పురుష ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అనుసరించి శాసనమండలి ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో ఎన్నికల విధులలో ఓటు హక్కు వినియోగించుకోలేని ఉద్యోగుల సౌకర్యార్థం ఈ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు . ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసారు . పోలింగ్ సమయం ముగిసేవరకు 60 మంది ఉద్యోగులు తమ ఓటును వినియోగించుకున్నారు . ఓటు వేసిన పోస్టల్ బ్యాలెట్ పత్రాలను సురక్షితంగాభద్రపర్చాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# పవిత్ర లింగాలు... పంచారామాలు..!





శివకేశవులకి భేదం లేదు. శివుడే విష్ణువు, విష్ణువే శివుడు. శివుడు ఎక్కడ ఉంటాడో విష్ణువు అక్కడే ఉంటాడు. విష్ణువు ఉన్నచోటే శివుడూ కొలువవుతాడు. శివకేశవుల్లోని ఆ ఏకత్వాన్ని తెలిపే పవిత్ర క్షేత్రాలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెలసిన పంచారామాలు...

'శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే
శివస్య హృదయం విష్ణుర్విర్ణోశ్చ హృదయం శివః'... అంటే, శివుని రూపమే విష్ణువు. విష్ణువు రూపమే శివుడు. శివుడి గుండెల్లో కొలువైనది విష్ణువే. విష్ణువు హృదయమే శివుడి ఆవాసం... అన్న అర్థాన్ని చాటే ఈ శ్లోకం యజుర్వేదంలోనిది. పంచారామాలుగా మనం పిలిచే ఆ ఐదు క్షేత్రాల్లోనూ కొలువున్నది శివుడే. క్షేత్రపాలకుడు విష్ణువు. పైగా ఆ శివలింగాలన్నీ ఒకే లింగం నుంచి ఉద్భవించినవే. తారకాసురుడు పరమశివభక్తుడు. తపస్సు చేసి శివుడి ప్రాణలింగాన్ని వరంగా పొందిన గర్వంతో దేవలోకంపైకి దండెత్తి, ఇంద్రుణ్ణి ఓడిస్తాడు. దాంతో దేవతలంతా తారకాసురుణ్ణి సంహరించమని ఆ శ్రీమహావిష్ణువుని కోరగా, ఆ శ్రీహరి 'తారకుడు శివభక్తుడు. శివుడి ప్రాణలింగాన్ని పొందినవాడు. నేను వధించలేను. శివుణ్నే ఆశ్రయించండి' అని చెప్పాడు. అప్పుడు దేవతలు శివుణ్ణి శరణు కోరగా 'నా ప్రియభక్తుడైన తారకుణ్ణి నేను చంపలేను. మిమ్మల్నీ కాదనలేను. కుమారస్వామి వధిస్తాడు' అని చెబుతాడు. అంతట ఆ షణ్ముకుడు దేవసేనకు సారధ్యం వహించి తారకుడితో యుద్ధం చేశాడు. శక్తి ఆయుధంతో ఎన్నిసార్లు ఆ అసురుడి శరీరాన్ని ముక్కలుగా చేసినా మళ్లీ అతుక్కుపోతున్నాయి. ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న కుమారస్వామికి శివుడు ప్రత్యక్షమై, 'కుమారా ఆందోళన చెందకు. తారకుడి కంఠంలో నా ప్రాణలింగం ఉన్నంతవరకూ అతను చనిపోడు. దాన్ని ముక్కలుచేయాలి' అని చెబుతాడు. అప్పుడు కుమారస్వామి ఆగ్నేయాస్త్రంతో ఆ లింగాన్ని ఐదు ముక్కలు చేయగా అవి కృష్ణా, గోదావరీ తీరాల్లో పడ్డాయి. ఓంకార నాదంతో అవి మళ్లీ ఏకమవబోతుండగా విష్ణుమూర్తి ఆదేశం మేరకు పడ్డ చోటే ఆ లింగ శకలాలను దేవతలు వెంటనే ప్రతిష్ఠించి ఆలయాలు నిర్మించారన్నది పౌరాణిక కథనం. అవే ద్రాక్షారామం, అమరారామం, క్షీరారామం, సోమారామం, కుమారారామాలు.



**క్షీరారామం!**

క్షీర రామలింగేశ్వర స్వామిగా పూజలందుకుంటోన్న ఈ క్షేత్రం పశ్చిమగోదావరిజిల్లాలోని పాలకొల్లులో ఉంది. పంచారామాల్లోని మిగిలిన నాలుగు క్షేత్రాల్లో లింగశకలాలను దేవతలు ఒకేసారి ప్రతిష్ఠించగా, క్షీరారామంలో మాత్రం త్రేతాయుగంలో రాముడు ప్రతిష్ఠించాడట. ఇక్కడి శివలింగం రెండున్నర అడుగుల ఎత్తులో తెల్లగా ఉంటుంది. అందుకే దీనికా పేరు. ఉత్తరాయణ, దక్షిణాయన ప్రారంభంలో ఉదయంవేళలో సూర్యకిరణాలు గోపురం రెండో అంతస్తు నుంచి లింగంమీద పడతాయి. గర్భగుడిలోని మూలవిరాట్టును నలువైపులా ఉన్న కిటికీలనుంచి చూడవచ్చు. తొమ్మిదో శతాబ్దంనాటి చాళుక్యులే ఈ ఆలయాన్నీ కట్టించినట్లు చెబుతారు. 120 అడుగుల ఎత్తులో తొమ్మిది అంతస్తుల్లో నిర్మించిన గోపురం ఈ ఆలయ ప్రత్యేకత.

ఆలయ క్షేత్రపాలకుడు జనార్థనుడు. ఇక్కడ ఒక్కరోజు ఉంటే ఏడాదిపాటు కాశీలో ఉన్న పుణ్యం దక్కుతుందట. సూర్యభగవానుడు, సప్తమాతృక, పార్వతీదేవి, బ్రహ్మ, సరస్వతి, కనకదుర్గ, కాలభైరవ, నటరాజు, దత్తాత్రేయ... ఇలా పలు దేవతలూ కొలువయ్యారిక్కడ. ఏలూరుకి సుమారు 110 కి.మీ. దూరంలో ఉందీ ఆలయం. శివ, కేశవుల ఆలయాలతోబాటు శక్తిపీఠం కూడా కొలువైన క్షేత్రం ఇది. దక్షప్రజాపతి యజ్ఞం చేసిన ప్రదేశం ఇదేనట. ఇక్కడ కొలువుదీరిన ముక్కంటిని శ్రీరాముడు, సూర్యుడు, ఇంద్రుడు పూజించారన్నది పౌరాణిక కథనం. తారకుడి సంహారానంతరం శివలింగ భాగం ఇక్కడ పడిందన్న విషయాన్ని తెలుసుకున్న సప్తర్షులు, సప్తగోదావరీపాయలతో వచ్చి ఆ భీమేశ్వరుడికి అభిషేకం చేయాలనుకున్నారు. మార్గమధ్యంలో సప్తర్షులు తెస్తోన్న గోదావరులు తన యజ్ఞాన్ని ఎక్కడ ముంచేస్తాయోనన్న భయంతో తుల్య రుషి వారించబోయాడట. ఇరువర్గాలమధ్యా వాదోపవాదనలు జరగడంతో తెల్లారిపోయింది. ఈలోగా శివలింగానికి సూర్యభగవానుడు ప్రథమ సుప్రభాత అభిషేకం చేసేశాడు. అప్పుడు వ్యాసమహర్షి రుషులను శాంతపరిచి, ఆ పాయల్లో కొన్నింటిని అంతర్వాహినిగా మార్చి, ఆలయ సమీపంలోని పుష్కరిణిలో కలిసేలా చేశాడు. అందుకే ఇక్కడి పుష్కరిణిని 'సప్తగోదావరి' అని పిలుస్తారు. ఈ నీటితోనే స్వామికి నిత్యాభిషేకం చేస్తుంటారు.

రెండు ప్రాకారాలతో రెండంతస్తులుగా ఉండే ఈ ఆలయాన్ని క్రీ.శ. 892-922 మధ్య కాలంలో తూర్పు చాళుక్య రాజైన చాళుక్య భీమ కట్టించినట్లు శాసనాల్లో ఉంది. భీమేశ్వరస్వామిగా ఆరాధించే ఇక్కడి శివలింగం ఎత్తు 9 అడుగులు. రెండు అంతస్తుల్లోనూ కనిపించే ఈ లింగానికి అభిషేకాదుల్ని పై అంతస్తునుంచే చేస్తారు. భానుడి తొలికిరణాలు నేరుగా ఈ లింగంమీదపడటం ఆలయ ప్రత్యేకత. అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన ఇక్కడి అమ్మవారిని మాణిక్యాలదేవిగా కొలుస్తారు. ఆలయ ప్రాంగణంలో భైరవుడు, విరూప, వామన... ఇలా పలు దేవతలూ కొలువై ఉన్నారు.

రాజమండ్రి, కాకినాడ వరకూ రైల్లో వెళితే అక్కడ నుంచి బస్సులో వెళ్లవచ్చు. **అమరారామం :** కృష్ణాతీరంలో అమరావతి పట్టణంలో కొలువైనదే అమరలింగేశ్వరాలయం. శివుడి ఆదేశం మేరకు శివలింగ శకలం పడిన చోటుకి చేరుకుని పెరిగిపోతున్న లింగాన్ని ఇంద్రుడు ప్రతిష్ఠించినట్లు చెబుతారు. ఇక్కడి స్ఫటికలింగం ఎత్తు 16 అడుగులు.

# కలలో కైలాసనాథుడు కనిపిస్తే అదృష్టం కలిసొస్తుందా లేదా కష్టాలు పెరుగుతాయా?

మీకు వచ్చే కలల్లో అకస్మాత్తుగా శివ లింగాన్ని దర్శించుకున్నట్టు, శివ లింగానికి పూజ చేస్తున్నట్టు కనిపిస్తే.. ఆశ్చర్యకరమైన ఫలితాలొస్తాయి. అయితే కలలో శివ లింగం కనిపించినప్పుడు ఏం జరుగుతుంది.. దాని అర్థం ఏంటి.. శుభమా లేదా అశుభానికి సంకేతాలా.. ఇప్పుడే చూసెయ్యండి... మనలో ప్రతి ఒక్కరికీ నిద్రలోకి జారుకున్న వెంటనే కలలొస్తుంటాయి. కొందరికీ అద్భుతమైన కలలొస్తే.. మరికొందరికి పీడ కలలు వస్తుంటాయి. ఇలా వచ్చినప్పుడు నిద్ర మత్తులో నుంచి సడన్ లేస్తూ ఉంటాం. అలాంటివి నిజ జీవితంలో జరగకూడదని, దేవుడిని ప్రార్థిస్తు ఉంటారు చాలా మంది. అయితే స్వప్నశాస్త్రంలో మనకొచ్చే కలలు, వాటికి సంబంధించిన అర్థాలేంటో పూర్తిగా వివరించబడింది. ఈ నేపథ్యంలో స్వప్నశాస్త్రం ప్రకారం, కలలో శివయ్యను చూడటం వల్ల మీ జీవితంలో పురోగతి లభిస్తుంది. అంతేకాదు మీ కోరికలు నెరవేరేందుకు శుభ సంకేతాలొస్తాయి. అంతేకాదు మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ సులభంగా తొలగిపోతాయి. అయితే కలలో ఎలాంటి శివ లింగాన్ని చూస్తే, ఎలాంటి ఫలితాలొస్తాయి.. కైలాసనాథుడు కలలో వివిధ రూపాలలో దర్శనమిస్తే.. వాటి అర్థాలేంటనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...



**శివ లింగానికి పూజ చేస్తున్నట్లు..**

స్వప్నశాస్త్రం ప్రకారం, మీకు వచ్చే కలల్లో ఈశ్వరుడి విగ్రహం లేదా శివ లింగాన్ని చూడటం వల్ల శుభప్రదమైన ఫలితాలొస్తాయి. శివయ్యను కలలో ఏ రూపంలో చూసినా మీ జీవితంలో అద్భుతమైన మార్పులొస్తాయని నమ్ముతారు. శివ లింగానికి జలాభిషేకం చేయడం లేదా కలలో శివుడిని పూజిస్తున్నట్లు కనిపిస్తే.. త్వరలో మీరు ఏదైనా ముఖ్యమైన పనుల్లో శుభ ఫలితాలను పొందుతారు.

**కలలో శివయ్య శరీరం కనిపిస్తే..**

మీకొచ్చే కలల్లో మహాదేవుని శరీరం కనిపిస్తే, అది చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది.

మీ వ్యక్తిగత జీవితంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పనులు జరగనున్నాయని నమ్ముతారు. అంతేకాదు మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధిస్తారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహం మీపై ఎల్లప్పుడూ ఉంటుంది.

**కలలో శివుడిని పూజ చేస్తున్నట్టు కనిపిస్తే..**

మీ కలలో శివ లింగాన్ని పూజించడాన్ని మీరు చూసినట్లయితే, మీ జీవితంలో అన్ని రకాల అడ్డంకులన్నీ తొలగిపోతాయని, త్వరలో మీకు మంచి రోజులు రాబోతున్నాయని అర్థం. అంతేకాదుమీ కోరికలన్నీ త్వరలో నెరవేరే అవకాశం ఉంది. కలలో శివ లింగానికి పాలాభిషేకం చేస్తున్నట్లు కనిపిస్తే.. మీకు శివయ్య అనుగ్రహం లభించిందని అర్థం.

# ఆదమరిస్తే అలర్జీ!

అలర్జీ.. ఎప్పుడో ఒకప్పుడు, ఎవరో ఒకరిని ఇబ్బందిపెట్టే సమస్యే. బయటికి వెళ్లినప్పుడు కొందరికి దురద, దద్దుర్లు లాంటివి వస్తుంటాయి. మరికొందరిని అకారణంగానూ వేధిస్తుంటాయి. కాబట్టే, చికిత్స కోసం వైద్యుడి దగ్గరికి వెళ్లినప్పుడు.. ఏం తిన్నారన్నది ఆరా తీస్తారు. మీరు తీసుకున్న ఆహారంలోని ఏదో ఒక పదార్థం మీ శరీరానికి పడకపోయి ఉండొచ్చనే అంచనాకు వస్తారు. ఇలా, పడని పదార్థాలు లేదా మూలకాలు వివిధ అవయవాలలోకి ప్రవేశించినప్పుడు.. నిరసనగా మన శరీరం చూపించే ప్రతి చర్యనే అలర్జీ అంటారు. కొందరికి పుట్టుకతో అలర్జీలు వస్తాయి. అసలు అలర్జీలకు కారణాలేంటి? ఎన్ని రకాలు? వాటి లక్షణాలేంటి? .. ఈ వారం 'ఊపిరి'లో తెలుసుకుందాం.మన శరీర తత్వానికి సరిపడని పదార్థాలు తిన్నా, తాగినా, పీల్చినా, తాకినా.. మనకు సరిపోని ప్రాంతంలో ఎక్కువసేపు గడిపినా.. అలర్జీ రావచ్చు. కొన్ని పుష్పాల పుప్పొడి, ఫంగస్ కూడా కొందరికి ఇబ్బంది కలిగిస్తాయి. నూటికి 35శాతం మందిలో.. ఈ పడని పదార్థాలు శరీరంలోకి వెళ్లి మలమూత్ర విసర్జన ద్వారా బయటికి రాకుండా.. రక్తంలో కలిసిపోతాయి. దీనివల్ల శరీరం లోపల గాయాలు, పుండ్లు ఏర్పడతాయి. వైద్య పరిభాషలో ఇదే.. అలర్జీ. ఈ మార్పు అవయవంలోని ఏ భాగంలో ఏర్పడితే.. ఆ భాగం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. ఊపిరితిత్తుల్లోకి పోతే దగ్గు, చర్మంపై సోకితే దురద, ముక్కులోకి దూరితే తుమ్ములు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.

**అలర్జిక్ మార్చ్, అటోపిక్ మార్చ్ ..**

తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరికి ఈ సమస్య ఉన్నా పుట్టబోయే బిడ్డకు అలర్జీ వచ్చే ఆస్కారం 50 శాతం వరకూ ఉంది. ఇద్దరికీ ఉంటే 70 శాతం మేర ఉంటుంది. అలా పుట్టిన పిల్లలు ఐదు నుంచి పదేండ్ల లోపు కానీ, పదిహేను నుంచి ఇరవై ఏండ్ల లోపు కానీ.. అలర్జీలకు గురికావచ్చు. వీటినే 'చైల్డ్‌హుడ్ అలర్జిస్' అంటారు. కొంతమందికి బాల్యంలో ఎలాంటి అలర్జీలు లేకపోయినా.. 40 నుంచి 60 ఏండ్ల వయసులో బయట పడవచ్చు. చిన్నప్పుడే బిడ్డలో అలర్జీ లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేస్తారు కొందరు. సరైన చికిత్స అందించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం మందులు, ఇన్‌హేలర్స్ వాడితే.. పెద్దగా లాభం ఉండదు. అంతేకాదు, అలర్జీ తాలూకు గాయం ఒక అవయవం నుంచి మరో అవయవానికి వ్యాపిస్తుంది. కొన్ని రోజుల తరువాత సైనసైటిస్‌గా స్థిరపడే ఆస్కారం ఉంది. ఇలా ఒక అవయవం నుంచి మరో అవయవానికి అలర్జీ మారడాన్ని 'అలర్జిక్ మార్చ్ లేదా అటోపిక్ మార్చ్' అంటారు.

**7 నుంచి 9 రకాలు**

ఆయా అవయవాలపై చూపే ప్రభావం ఆధారంగా అలర్జీలు ఏడు నుంచి తొమ్మిది రకాలు. అందులోనూ ఎక్కువగా కనిపించేవి ఐదు రకాల అలర్జీలే. ఆ లక్షణాలను గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే సరిపోతుంది. నిర్లక్ష్యం చేసినకొద్దీ ఇబ్బందే. చిట్కా వైద్యాలను నమ్ముకుంటే బాధపడాల్సి వస్తుంది.

**1. అలర్జిక్ ఆస్తమా– ఉబ్బసం**

అలర్జిక్ ఆస్తమా ఊపిరితిత్తులకు అలర్జీ రావడం వల్ల సోకుతుంది. దీనివల్ల రోగి శ్వాస సంబంధ సమస్యను ఎదుర్కొంటాడు.

**లక్షణాలు**

పొడి దగ్గు.
దగ్గుతో పాటు తెమడ పడటం.
ఆయాసం.
ఛాతీ బరువుగా ఉండటం.
గొంతులో దురదగా అనిపించడం.
నిర్ధారణ పద్ధతులు

1. గ్లోబల్ గోల్డ్ స్టాండర్డ్ అలర్జీ స్కిన్ టెస్టింగ్ చాలాచోట్ల అందుబాటులో ఉన్నది. దీనిద్వారా రెండేండ్ల చిన్నారి నుంచి ఎనభై ఏండ్ల వారి వరకూ..



ఎవరికైనా పరీక్షలు చేయవచ్చు.

2. ఫాడియో టాప్ బ్లడ్ మెథడ్%ొా%.దీని ద్వారా కూడా అలర్జీ నిర్ధారణ చేయవచ్చు. సుమారు 180 రకాల అలర్జన్స్, 100 ఆహార పదార్థాలు, 80 పర్యావరణ పదార్థాలను ఈ రెండు పద్ధతుల్లో పరీక్షించవచ్చు. అరగంటసేపు జరిగే ఈ పరీక్ష అనంతరం రోగికి ఎలాంటి ఆహార పదార్థాలు పడటం లేదు, ఎలాంటి పర్యావరణ పరిస్థితులు సరిపోవడం లేదు అన్నది తెలిసిపోతుంది.

**2. అలర్జిక్ రైనైటిస్**

అలర్జిక్ రైనైటిస్.. అలర్జీ ముక్కులోకి విస్తరిం చడం వల్ల వస్తుంది.

**లక్షణాలు**

ముక్కులో దురద.
ఎక్కువగా తుమ్ములు.
ముక్కు కారడం.

**3. అలర్జిక్ సైనసైటిస్**

అలర్జిక్ సైనసైటిస్ అనేది.. ముఖ భాగంలో ఉన్న ఎముక రంధ్రాలలో అలర్జీ కేంద్రీకృతమైనప్పుడు ఇబ్బంది పెడుతుంది. ఎముక లోపల నీటు ఉండిపోవడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చి.. మొదట పచ్చని చీముగా, తరువాత చిక్కటి చీముగా మారి జిగురులా ఉండిపోతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన తలనొప్పి.
కళ్లు లాగడం.
చికాకు పెరగడం.
ఫోకస్ తగ్గడం.

**4. అలర్జిక్ అర్టికేరియా**

చర్మం అలర్జీకి ఇది మరో పేరు.
లక్షణాలు
చర్మం ఎండిపోవడం.
ఆ తరువాత దురద ఏర్పడటం.
దద్దుర్లుగా మారడం.
సమస్య తీవ్రమైనప్పుడు పెదవులు వాచిపోవడం.
ముఖం వాచిపోవడం.
మర్మావయవాలు వాచిపోవడం.

అప్పటికీ చికిత్స తీసుకోకపోతే అనాఫలాక్సిస్ అనే ప్రాణాంతకమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. అనాఫలాక్సిస్ తీవ్రమైన అలర్జీ. ఐదు నిమిషాల్లోపు చికిత్స అందకపోతే రోగి మృత్యువాత పడవచ్చు. ఇది నూటికి 1–2శాతం మందికి ఉండే అవకాశం ఉంది. సాధారణ అలర్జీలను నిర్లక్ష్యం చేస్తే కనుక.. అవి తీవ్ర రూపం ధరించి అనాఫలాక్సిస్ దశకు చేరుకునే ఆస్కారం ఎక్కువ. అంతవరకూ రాకుండా జాగ్రత్తపడాలి. నిపుణులైన వైద్యులను సంప్రదించాలి.

**5. అలర్జిక్ కోలైటిస్**

పేగుల్లో అలర్జీ కేంద్రీకృతం కావడం వల్ల అలర్జిక్ కొలైటిస్ ఏర్పడుతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన కడుపు నొప్పి.
తిన్న వెంటనే కడుపు నొప్పి.
కడుపు ఉబ్బరం
ఆకలి మంద గించిపోవడం.

..ఇలాంటి వ్యాధులను ఎండోస్కోపి పరీక్ష ద్వారా కూడా మనం గుర్తించలేం.

**ప్రధాన కారకాలు..**

హౌజ్ డస్ట్ మైట్ కంటికి కనపడని 8 కాళ్ల సూక్ష్మక్రిమి..70 నుంచి 80శాతం మందికి అలర్జీలు రావడానికి ఇదే కారణం. పార్థీనియం–వయ్యారి భామ మొక్క పుప్పొడి సుమారు 50–60 శాతం అలర్జీలకు మూలం.

బొద్దింకలు–బొద్దింకల విసర్జన వలన 30–40శాతం ఆస్తమా రోగులు అలర్జిక్ రైనైటిస్ వంటి రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉంది. ఆల్టర్‌నేరియా–ఇది ఫంగస్ జాతికి చెందినది. సుమారు 50 నుంచి 60 శాతం అలర్జీలు దీనివల్ల వచ్చే అవకాశం ఉంటుంది.

**చికిత్స విధానం**

అలర్జన్స్ స్పెసిఫిక్ సబ్‌లింగ్వల్ ఇమ్యునో థెరపీ ఐదేండ్ల లోపు నుంచి ఎనభై ఏండ్ల వారికి అలర్జీ నిర్ధారణ ఆధారంగా నాలుక కింద రెండు చుక్కలు వేసి.. రెండేండ్ల వరకు చికిత్స అందిస్తే 50–60శాతం అలర్జీలు తగ్గే అవకాశం ఉంది.

**యాంటీ ఐజీఈ థెరపీ**

ఆస్తమా తీవ్రంగా ఉన్నవారికి లేదా అలర్జిక్ రైనైటిస్, అలర్జిక్ అర్టికేరియా ఉన్నవారికి, రక్తంలో సీరం ఐజీఈ అలర్జీ శాతం ఎక్కువ ఉన్నవారికి ఇంజక్షన్ రూపంలో ఇస్తారు.

**ఔషధాలు**

అలర్జీల ఆధారంగా రోగికి అవసరమైన మందులను ఏడాది కాలంపాటు ఇవ్వడం జరుగుతుంది.

**కరోనా వ్యాక్సిన్ వల్ల**

2020 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల్లో.. అలర్జీ ఉన్నవారు కరోనా వ్యాక్సిన్ తీసుకోకపోవడం మంచిదని సూచించారు. దీనివల్ల కొందరిలో ఆయా అలర్జీలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉన్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. కొవిడ్ తీవ్రతకు గురైనవారిలో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారే అధికం. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారంతో, ఆరోగ్యకర జీవనశైలితో, అప్రమత్తతతో.. అన్నిటికీ మించి మంచి వైద్యంతో ఈ రుగ్మతను తేలికగా అధిగమించవచ్చు.



## ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్–6, విటమిన్–12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.



3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.

4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.

5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్–%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.

6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.

7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరంలోని విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గం

ఈ యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గంగా పనిచేస్తుంది. ఒక డిటాక్స్ పానీయం శరీరం నుండి అన్ని విషపదార్థాలను బయటకు తీయడానికి, స్వేచ్ఛా రాడికల్ కార్యకలాపాలను తగ్గించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక తీసుకోవలసిన ఒక డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది.

వారాంతంలో కొన్ని ఆహారాలు నిలిపివేయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మీ ఆహారంలో కొంచెం మోసం చేయడానికి సమయం ఇది. మీకు ఇష్టమైన ఆహారాలు మరియు పానీయాలను తినే ముందు, మీరు ఆరోగ్యంగా ఉండటానికి, మీరు సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలి మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక త్రాగాల్సిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది శుక్రవారం సమీపిస్తున్న కొద్దీ మనమందరం వారాంతపు మూడ్‌లోకి రావడం ప్రారంభిస్తాము. మనము ఇంటి నుండి పనిచేసేటప్పుడు ఇది ఒకేలా ఉండకపోవచ్చు, వారాంతంలో ఇప్పటికీ మీరు ఆరోగ్యంగా ఉండటానికి లేదా బరువు తగ్గడానికి ఒకదాన్ని అనుసరిస్తుంటే మీ ఆహారాన్ని విడదీయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మోసం చేయడానికి సమయం. ఏదేమైనా, ఈ కార్యకలాపాలన్నీ శరీరంలో విషాన్ని పెంచుకోవడానికి దారితీస్తాయి, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి హానికరం. మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మరియు మీరు తీసుకునే పానీయాలు మీ శరీరంలోని టాక్సిన్స్ స్థాయిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వారాంతంలో మీరు ఆహారం మరియు పానీయాలను ఎక్కువగా తినే ముందు, మీ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూడడానికి ముందు మీరు తప్పక తినవలసిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది. మీరు డిటాక్స్ చేయవలసిన అవసరం కొంచెం అనిపించినప్పుడు, వారంలో ఏ రోజునైనా మీరు ఈ పానీయాన్ని తీసుకోవచ్చు. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం దోసకాయ అనేది భారతదేశం అంతటా విస్తృతంగా వినియోగించే ఒక కూరగాయ, ముఖ్యంగా వేసవి కాలంలో. దోసకాయలో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది, ఇది వేసవి ఆహారానికి అనువైనది.

దోసకాయలో వివిధ యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి, ఇది శరీరంలో స్వేచ్ఛా రాడికల్ చర్యను తగ్గించటానికి సహాయపడుతుంది. మరోవైపు, టొమాటోస్ నిజానికి కూరగాయలుగా ఎక్కువగా ఉపయోగించే పండు. ఇది విటమిన్లు మరియు నీటితో సమృద్ధిగా ఉంటుంది మరియు డిటాక్స్ పానీయం కోసం గొప్ప పదార్థంగా చేస్తుంది.

దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయలో కేవలం 16 కేలరీలు ఉన్నాయి, అయితే మీ రోజువారీ అవసరాలలో 4 శాతం పొటాషియం, 3 శాతం ఫైబర్ మరియు విటమిన్ సి 4 శాతం అందించగలవు. దోసకాయలోని ఇతర పోషకాలు విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ ఎ ఒక కప్పు తరిగిన టమోటాలు, మరోవైపు, 32 కేలరీలు మాత్రమే కలిగి ఉంటాయి, కానీ ప్రోటీన్, పొటాషియం, ఫైబర్ మరియు విటమిన్లు అధికంగా ఉంటాయి – ముఖ్యంగా విటమిన్ ఎ మరియు సి. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం ఎలా తయారు చేయాలి పానీయం చేయడానికి, దోసకాయను చిన్న ముక్కలుగా కోసి, టమోటాతో కూడా చేయండి. వాటిని బ్లెండర్‌కు జోడించండి. దీనికి కొన్ని పుదీనా ఆకులను కూడా జోడించండి. పుదీనా చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు చాలా రిఫ్రెష్ గా ఉంటుంది. మీరు కోరుకుంటే ఉప్పు జోడించండి, కానీ ఉప్పును నివారించడానికి ఇది సిఫార్సు చేయబడింది. ఆరోగ్యకరమైన అలవాట్ల సాధారణ శారీరక శ్రమతో పాటు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం బరువు తగ్గడానికి మరియు వ్యాధుల ప్రమాదాన్ని అరికట్టడానికి కీలకం. అయినప్పటికీ, మీకు ఇష్టమైన ఆహారాన్ని తినడం మరియు త్రాగటం ఖచ్చితంగా మంచిది, మీరు మితంగా చేసి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించండి.

# ఇక నుంచి జుట్టు తడిగా ఉన్నప్పుడే ఈ తప్పులు చేయకండి...

## లేకపోతే త్వరలో బట్టతల వచ్చేస్తుంది...



జుట్టు సంరక్షణ చేయడం అంత తేలికైన పని కాదు. ముఖ్యంగా నేటి బిజీ జీవనశైలి, చెడు వాతావరణం మరియు కాలుష్యం జుట్టు ఆరోగ్యం మరియు పెరుగుదలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. దీని వల్ల చాలా మంది జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. జుట్టు రాలిపోయే సమస్యకు చాలా కారణాలున్నాయి. అంతే కాకుండా మనం చేసే కొన్ని పొరపాట్లు కూడా జుట్టుపై ప్రభావం చూపుతాయి. చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడు దువ్వెనను ఉపయోగిస్తారు. తడి జుట్టు అత్యంత బలహీనంగా ఉంటుందని మనందరికీ తెలుసు. తడి జుట్టుతో మనం తెలియకుండా చేసే తప్పులు జుట్టును దారుణంగా డ్యామేజ్ చేస్తాయి. ఆ తప్పులు ఏమిటో ఈ కథనంలో మీకు అందించాము. అది చదివి తెలుసుకొని మళ్ళీ ఆ తప్పులు చేయకండి.

తడి జుట్టు దువ్వడం చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడే దువ్వుకుంటారు. ఇలా తడి జుట్టు మీద దువ్వెన వాడితే వెంట్రుకలు ఎక్కువగా పాడవుతాయి. కాబట్టి మీరు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మరియు జుట్టు రాలడాన్ని నివారించాలనుకుంటే, దువ్వే ముందు జుట్టు పూర్తిగా ఆరిపోయే వరకు వేచి ఉండండి. బన్ ఆర్ పోనీటైల్ చాలా మంది మహిళలు తలస్నానం చేసిన తర్వాత జుట్టును గట్టిగా కట్టుకుంటారు. ముఖ్యంగా పనికి వెళ్లే మహిళలు ఇలాంటి తప్పులు ఎక్కువ చేస్తుంటారు. తడి జుట్టును అల్లినప్పుడు, జుట్టు మరింత దెబ్బతింటుంది. కాబట్టి మళ్లీ ఈ తప్పు చేయవద్దు. లేదంటే జుట్టు గుబ్బలుగా రాలిపోతుంది.

జుట్టు రుద్దడం తలస్నానం చేసిన తర్వాత మేము తరచుగా టవల్ తో జుట్టును ఆరబెట్టుకుంటాము. అయితే ఇకపై మీ జుట్టును అలా ఊడదీయకండి. ఎందుకంటే దీని వల్ల ఎక్కువ పగుళ్లు మరియు చిక్కులు ఏర్పడతాయి. మీరు మీ జుట్టును ఆరబెట్టాలనుకుంటే, మెత్తటి గుడ్డతో ఆరబెట్టండి. హెయిర్ డ్రైయర్ ఉపయోగించడం ఈ రోజుల్లో, చాలా మంది తమ జుట్టును ఆరబెట్టడానికి వారి ఇళ్లలో హెయిర్ డ్రయ్యర్‌ను కలిగి ఉన్నారు.

జుట్టు ఆరబెట్టేది తడి జుట్టును ఆరబెట్టడానికి. కానీ ఈ హెయిర్ డ్రైయర్ నుండి వెలువడే వేడి గాలి బలహీనమైన స్థితిలో ఉన్న తడి జుట్టును దెబ్బతీస్తుంది. కాబట్టి వీలైనంత వరకు జుట్టును సహజంగా ఆరబెట్టండి. తడి జుట్టుతో నిద్రపోకూడదు చాలా మంది రాత్రిపూట స్నానం చేస్తారు.

అలా తలస్నానం చేసే వారు పూర్తిగా ఆరకుండా తడి జుట్టుతో నిద్రపోతారు. మీరు ఇలా తడి జుట్టుతో నిద్రపోతే, దిండు ఎక్కువగా రుద్దుతుంది, తద్వారా అధిక జుట్టు డ్యామేజ్ అవుతుంది.

తడి జుట్టు మీద హెయిర్‌స్ప్రేని నివారించండి తడి జుట్టు మీద ఎప్పుడూ ఉపయోగించకూడని ఉత్పత్తులలో ఇది ఒకటి. మీరు తడి జుట్టుపై హెయిర్‌స్ప్రేని ఉపయోగించినప్పుడు, ఫలితం కరకరలాడే, పొరలుగా ఉండే జుట్టు మరియు మీరు కోరుకునేది కాదు. కాబట్టి, ఆశించిన ఫలితాన్ని పొందడానికి హెయిర్‌స్ప్రేని వర్తించే ముందు మీ జుట్టు పూర్తిగా పొడిగా ఉందని నిర్ధారించుకోండి. తడి జుట్టు మీద ఎప్పుడూ స్ట్రెయిట్‌నర్‌ని ఉపయోగించవద్దు మీ జుట్టు ఇంకా తడిగా లేదా సెమీ ఎండిపోయినప్పుడు మీరు స్ట్రెయిట్‌నెర్‌లు మరియు కర్లర్‌లను ఎప్పుడూ ఉపయోగించకూడదు. మీరు హడావిడిగా ఉండవచ్చు కానీ పూర్తిగా ఆరిపోకముందే మీ జుట్టును స్టైలింగ్ చేయడం ద్వారా, మీరు నిజంగా మీ జుట్టును డ్యామేజ్ అయిన, డల్ లుక్ తో కనబడుతుంది.

# గోరింటాకు ఎందుకంటే..


## ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు ధరించాలని చెబుతారు ఎందుకు?



ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారంగా మన సమాజంలో స్థిరపడింది. అలంకరణలో భాగమని భావించినా, దీని వెనుక ఎన్నో ప్రత్యేకతలు దాగి ఉన్నాయి. గోరింటాకు మహిళల చేతులకూ, పాదాలకూ అందాన్ని రెట్టింపు చేస్తుంది. ఇదేదో అలంకరణ కోసం తెచ్చిన ఆడంబరం కాదు. గోరింటాకు పెట్టుకోవడం వెనుక ఎన్నో ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఆషాఢ మాసంలో వాతావరణ ప్రభావం వల్ల అనేక సూక్ష్మ క్రిములు వ్యాపిస్తూ ఉంటాయి. వానల రాకతో గాలిలో, నీటిలో వీటి శాతం ఎక్కువగా ఉంటుంది. తేమలో ఉండే సూక్ష్మ క్రిముల ప్రభావం చేతులు ద్వారా, పాదాల ద్వారా చర్మ రంధ్రాలగుండా శరీరంలో ప్రవేశించకుండా గోరింటాకు కవచంగా పనిచేస్తుంది. అంతేకాదు, గోరింటాకు ఒత్తిడిని, వేడిని తగ్గిస్తుంది. స్త్రీ అరచేతి మధ్యలో గర్భాశయా నికి రక్తం చేరవేసే ప్రధాన నాడులు ఉంటాయి. గోరింటాకు ఆ నాడుల్లో ఏర్పడే అతి ఉష్ణాన్ని లాగేస్తుందని, తద్వారా గర్భాశయ దోషాలు తొలగిపోతాయని చెబుతున్నది ఆయుర్వేదం.

# పెట్టుబడుల్లో పెరిగిన మహిళల భాగస్వామ్యం..

## వారు ఎక్కువగా ఇన్వెస్ట్ చేసేది దేనిమీదంటే..?



గతంలో సమాజం ద్వారా అణచివేతకు గురైన మహిళలు.. ప్రస్తుతం పురుషులకు ధీటుగా ఎదుగుతున్నారు. అన్ని రంగాల్లోనూ మగవారిని వెనక్కి నెట్టి ఔరా అనిపిస్తున్నారు. పెట్టుబడుల్లోనూ హవా చాటుతున్నారు. మహిళల ఇన్వెస్ట్‌మెంట్ అనగానే బంగారంపై అని అనుకుంటే పొరపాటే అవుతుంది. తాజా సర్వే నివేదికలు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. స్వర్ణం కనీసం టాప్ రెండు స్థానాల్లోనూ లేకపోవడం ఆశ్చర్యపడాల్సిన విషయమే.

పడిపోయిన బంగారం స్థానం: రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ అనరాక్ ఒక సర్వే నిర్వహించింది. మొత్తం 5 వేల 5 వందల మంది ఇందులో పాల్గొనగా.. వారిలో 50 శాతం మహిళలే. పెట్టుబడుల విషయమై వారిని ప్రశ్నించగా.. 65 శాతం మంది రియల్ ఎస్టేట్‌లో, 20 శాతం స్టాక్స్ లో ఇన్వెస్ట్ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు వెల్లడైంది. బంగారంపై ఆసక్తి చూపే వారు కేవలం 8 శాతం మాత్రమే ఉన్నట్లు తెలిసింది. మిగిలిన 7 శాతం మంది ఫిక్స్ డిపాజిట్ల వైపు మొగ్గుచూపిస్తున్నట్లు సర్వే పేర్కొంది.

దాదాపు అరకోటిపైనే ఆసక్తి: రూ.45 లక్షలకు పైగా ఉన్న ఇళ్లపై 83 శాతం మంది మహిళలు ఆసక్తి చూపిస్తున్నట్లు మరో పరిశోధనలో తేలిందని అనరాక్ వెల్లడించింది. రూ.45-90 లక్షల శ్రేణిని 36 శాతం మంది మహిళలు 'స్వీట్ స్పాట్'గా చూస్తున్నారని, 27 శాతం రూ.90 లక్షల నుంచి రూ.1.5 కోట్ల వరకు ఉన్న ప్రీమియం గృహాలను ఇష్టపడతున్నారంది. అయితే దాదాపు 20 శాతం మంది రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ ధర కలిగిన లగ్జరీ గృహాల వైపు మొగ్గుచూపుతున్నారని



తెలిపింది. రూ.45 లక్షల లోపున్న సరసమైన గృహాలకు మాత్రం తక్కువ ప్రాధాన్యత ఉన్నట్లు స్పష్టం చేసింది.


స్పష్టమైన అవగాహనతో.. దశాబ్ద కాలంగా రియల్ ఎస్టేట్ సెగ్మెంట్ లో మహిళలు ఎదిగారని అనరాక్ గ్రూప్ వైస్ ఛైర్మన్ సంతోష్ కుమార్ తెలిపారు. పట్టణ ముఖ్య కేంద్రాల్లో నివాసాల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నట్లు వెల్లడించారు.

భారీ గృహాలు, నిర్దిష్ట బడ్జెట్ విషయంలో కొత్త ధోరణులను అనుసరిస్తున్నట్లు తేలిందన్నారు. వారికేమి కావాలో స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నట్లు చెప్పారు.

గతంలో నిర్వహించిన సర్వే ప్రకారం.. నివాస, పెట్టుబడి అవసరాల కోసం ఇళ్ల కొనుగోళ్ల మధ్య నిష్పత్తి 82:18గా ఉంది. అయితే ఇప్పుడు 77:23 నిష్పత్తితో భారీ వ్యత్యాసం గుర్తించినట్లు నివేదిక వెల్లడించింది. మహిళల యాజమాన్యంతో పలు ప్రయోజనాలు: తమ పేర్లపై ఆస్తుల కొనుగోలు, రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా భారతీయ మహిళలు అనేక ప్రయోజనాలు పొందవచ్చని అనరాక్ పేర్కొంది. వివిధ ప్రభుత్వ పథకాలు సైతం మహిళల ఇంటి యాజమాన్యాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. 2015లో కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గృహాలను పొందాలంటే.. అవి తప్పనిసరిగా మహిళల పేరుతో లేదా వారు సహ యజమానిగా ఉండాల్సిందేనని గుర్తుచేశారు. పలు రాష్ట్రాల్లో తక్కువ స్టాంప్ డ్యూటీ, గృహ రుణాలపై వడ్డీ తగ్గింపు ప్రయోజనం సైతం పొందవచ్చన్నారు. పన్ను మినహాయింపుల్లోనూ పలు అవకాశాలున్నట్లు చెప్పారు.

# నీలం ఊదా.. పెదాలు ఫిదా





మధువులొలికే అతివ అధరాలకు లేత గులాబీ రంగునో, నిండు కెంపు వర్ణాన్నో అద్ది.. అందమంటే ఇదే అంటే సరికాదు. అంతకు మించిన ఆకర్షణనుతీసుకొచ్చే వన్నెలూ అనేకం. నిండైన నీలాలు, ఊరించే ఊదాలు సెలెబ్రిటీలు మెచ్చిన అధరాలంకరణ వర్ణాలు. ఐశ్వర్యారాయ్, శృతిహాసన్, హీనా ఖాన్, సారా అలీఖాన్‌లాంటి అందగత్తెలంతా ఇలాంటి వన్నెలే అద్దుకుని విభిన్నంగా కనిపిస్తున్నారు. ఇటీవలి కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో వింతైన నీలి రంగు లిప్‌స్టిక్ ధరించి వేడుకలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది నటి ఊర్వశి రౌతేలా. అలా బ్లూ, పర్పుల్ లిప్‌స్టిక్ ట్రెండ్‌ను బాలీవుడ్ నుంచి హాలీవుడ్ దాకా తీసుకెళ్లారు మనవాళ్లు. ఇంద్రనీలాలను కళ్లలోనే కాదు పెదవుల్లోనూ చమక్కుమనేలా చేస్తున్న ఈ రంగులు.. నేటితరం అమ్మాయిలకు బాగా నప్పుతాయనీ, దుస్తులకు సరిపోయేలా ఎంచుకుంటే సరిపోతుందనీ సలహా ఇస్తున్నారు ఫ్యాషనిస్టులు. అవును, ఇప్పుడు ఫంకీ లుక్ కావాలంటే.. నీలాల రంగును ముద్దాడాల్సిందే!

# కొరియన్ అమ్మాయిల్లా అందంగా కనిపించాలా.. ఈ టిప్స్ పాటిస్తే సరి!



అందంలో కొరియా అమ్మాయిలదే అగ్రతాంబూలం! ఎలాంటి మచ్చలు లేకుండా, గాజులా మెరిసే చర్మం.. వారి సొంతం! అందమే అసూయ పడేంత బ్యూటీగా ఉంటారు. ఎంతలా అంటే.. ప్రపంచ ప్రఖ్యాత బ్యూటీ ప్రొడక్ట్స్ సంస్థల్ని కూడా తమ చుట్టూ తిప్పుకొంటారు కొరియన్ కాంతలు. మరి, అలాంటి అందం, గ్లాసీలుక్ మీ సొంతం కావాలంటే.. కొరియన్లను ఫాలో కావాల్సిందే!

### ట్యాపింగ్‌తో టాప్‌ర్యాంక్..

ఫేస్ ట్యాపింగ్.. కొరియన్ సీక్రెట్ బ్యూటీ టెక్నిక్! ఈ చిన్న చిట్కా.. అందంలో మీకు టాప్‌ర్యాంక్‌ను తెచ్చిపెడుతుంది. ముఖంపై సున్నితంగా మసాజ్ చేయడం ద్వారా.. చర్మాన్ని సంరక్షించుకుంటారు వాళ్లు. ఫేస్ ట్యాపింగ్.. ముఖంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. చర్మం ముడతలు పడటాన్ని నిరోధిస్తుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఫేస్ ట్యాపింగ్ చేయడం వల్ల.. ముఖంపై ఉండే చర్మం బిగుతుగా మారుతుంది. చర్మం చాలాకాలం పాటు తాజాగా, యవ్వనంగా ఉంటుంది.

### ఆవిరితో అందం..

కొరియన్ యువతులు ఫాలో అయ్యే మరో బ్యూటీ సీక్రెట్.. ఆవిరి పట్టడం! మూసుకుపోయిన చర్మ రంధ్రాలను తెరవడంలో, మృతకణాలను తొలగించడంలో ఆవిరి సాయపడుతుంది. చర్మం హైడ్రేట్ కావడంతోపాటు కొల్లాజెన్, ఎలాస్టిన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా చర్మం మరింత యవ్వనంగా కనిపిస్తుంది. మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియానూ తొలగిస్తుంది. ఆవిరి పట్టిన తర్వాత ముఖంపై సున్నితంగా మసాజ్ చేస్తే రక్తప్రసరణ మెరుగుపడి.. చర్మం నునుపు దేలుతుంది.

### వ్యాయామంతో వయ్యారంగా..

ముఖ వ్యాయామాలతో చర్మానికి సరికొత్త నిగారింపు వస్తుంది. అందుకే, కొరియన్ మహిళలు ఎక్కువగా ఫేషియల్ ఎక్సర్‌సైజులు చేస్తుంటారు. ఫేషియల్ యోగా, చీక్ లిఫ్ట్స్ వంటి కొన్ని వ్యాయామాలు.. ముఖంపై ఉండే అదనపు కొవ్వును కరిగిస్తాయి. పెదాలపై వేలుతో సున్నాలా చుట్టడం, నవ్వుతూ తలను పైకెత్తి చూడటం, నీటిని పుక్కిలించడంతోపాటు చూయింగ్ గమ్ నమలడం కూడా ఒకరకమైన ఫేషియల్ ఎక్సర్‌సైజే! వీటివల్ల ముఖానికి రక్తప్రసరణ బాగా జరిగి.. కొత్త నిగారింపు వస్తుంది.

### రైస్ వాటర్‌తో నైస్‌గా..

రసాయనాల బ్యూటీ ఉత్పత్తులకు కొరియన్లు దూరంగా ఉంటారు. రైస్ వాటర్‌నే క్లెన్సర్‌గా వాడుకుంటూ.. నైస్‌గా తయారవుతారు. బియ్యం నీరు.. చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ముఖంపై ముడతల్ని పోగొడుతుంది. ఇందులో అమైనో ఆమ్లాలు, యాంటి ఆక్సిడెంట్లు.. చర్మంలో తేమను కాపాడి, డ్రై స్కిన్ బారిన పడకుండా కాపాడతాయి. ముఖంపై ఉండే జిడ్డునూ సమర్థంగా తొలగిస్తాయి. ఫలితంగా.. చర్మం సరికొత్త మెరుపును సంతరించుకుంటుంది. ఫేషియల్ టోనర్లుగానూ దోసకాయ, పుచ్చకాయ, టమాటాలనే ఎక్కువగా వినియోగిస్తుంటారు.

ఇవేకాకుండా, సూర్యరశ్మి విషయంలోనూ కొరియన్లు చాలా జాగ్రత్తగా ఉంటారు. చర్మం ముడతలు పడకుండా, ఎండబారిన పడకుండా నిత్యం సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటారు. సంప్రదాయ ఆహార పద్ధతులు పాటిస్తూ.. తమ అందాన్ని కాపాడుకుంటారు. చర్మ సంరక్షణలో సాయపడే గ్రీన్ టీ, బార్లీ టీనే ఎక్కువగా తాగుతుంటారు. పీచు, పోషక విలువలు ఎక్కువగా ఉండే పదార్థాలకే ప్రాధాన్యం ఇస్తారు. చర్మానికి హాని కలిగించే ఆహార పదార్థాలకు దూరంగా ఉంటారు. ఇలా కొరియన్ అమ్మాయిల పద్ధతులను ఫాలో కావడం వల్ల మీరుకూడా వారిలా మెరిసిపోవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు.

# ఎగిరే జింక-1

**మధిర సుబ్బన్న దీక్షితులు 1930వ దశకంలో రచించిన కాశీమజిలీ కథలు అప్పట్లో ఆబాలగోపాలాన్ని అలరించాయి. తెలుగు సాహిత్యంలో తప్పకుండా చదవాల్సిన గొప్ప గ్రంథాల్లో కాశీమజిలీ కథలు ముఖ్య స్థానాన్ని ఆక్రమించాయి. పన్నెండు భాగాలుగా వెలువడిన ఈ గ్రంథంలోని మూడోభాగం కథలు ప్రస్తుతం మీరు చదువుతున్నారు.**



కుంభకోణం పట్టణాన్ని విజయకేతుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయన ఒక్కగానొక్క కొడుకు కందర్పుడు. పేరులోనూ, రూపంలోనూ మన్మథుడే. అతనికి చిన్నతనం నుంచి దేశవిదేశాల్లోని వింతలు చూడాలని కోరిక. కానీ దేశాటనం అంటే మాటలతో పని కాదు.

'తల్లిదండ్రులతో చెబితే వెళ్లనివ్వరు. ఒకవేళ వారు ఒప్పుకొన్నా తక్కువ వ్యవధిలో దేశాలన్నీ చూసిరావడం అసాధ్యం. గట్టిగా ప్రయత్నిస్తే భరతఖండంలోని యాభై ఆరు దేశాలనూ చూడొచ్చు. మిగిలిన వాటిమాటేమిటి?! ఆకాశంలో ప్రయాణిస్తేకానీ చేరుకోలేని ద్వీపాలు, దేశాలెన్నో ఈ భూమండలంలో ఉన్నాయని చెప్పుకొంటారు. వాటిని చూడటం ఎలా?' అనే ఆలోచనలే అనుక్షణమూ కందర్పుడిని బాధించేవి. యుక్తవయసు వచ్చిన తరువాత తన మనసులోని భావాలను ఒక ఉపాధ్యాయునితో పంచుకున్నాడు. కానీ ఆయన సైతం..

"వత్సా! నీ తండ్రి వృద్ధుడు. నువ్వు ఆయనకు సహకరించాలి. రాజ్యభారాన్ని పంచుకుని ప్రజలను న్యాయంగా పాలించాలి. అంతేకానీ వెర్రి ఊహలు చేయకు" అని హితవు పలికాడు.

**కందర్పుడు ఆ మాటలకు అంగీకరించలేదు.**

"ఆచార్యా! విస్తారమైన ఈ భూమిపై మన రాజ్యం ఏపాటిది? మావంటి రాజులు ఎందరు లేరు? మీ ఇంటిలో మాత్రం ప్రజలు లేరా? వారికి మీరు మాత్రం ప్రభువులు కాదా? నా ప్రజలమీద నాకుమాత్రం అంతకంటే అధికారాలేం ఉంటాయి? వీటిపైన నాకు ఆసక్తి లేదు. మనుచరిత్రలో ప్రవరాఖ్యుని చరిత్ర చదివిన కొద్దీ నాకు దేశాటన పట్ల ఆసక్తి పెరిగిపోతున్నది. ఔషధాల వల్ల, యంత్రాలవల్ల మన పూర్వికులు ఇతరులకు సాధ్యంకాని

దూరతీరాలకు ప్రయాణించారని కావ్యాలు వర్ణిస్తున్నాయి కదా?! దయచేసి అటువంటి విశేషాలేమైనా మీకు తెలిస్తే చెప్పండి" అని పదేపదే అడిగాడు.

**అందుకు ఆ ఉపాధ్యాయుడు..**

"రాకుమారా! మన నగరంలో మణివర్మ ఉన్నాడు. వారు వంశపారంపర్యంగా యంత్రాలు చేయడంలో, తంత్రాలు పన్ని రూపాలు మార్చడంలో ఆరితేరినవారు. మణివర్మ ముత్తాతకైతే సాక్షాత్తూ విశ్వకర్మ అని పేరుండేది. ఆయన స్వయంగా ఒక కీలుజింకను తయారుచేసుకుని, దానిమీద దేశాలన్నీ తిరిగేవాడట. నా అంచనా నిజమైతే ఆ జింక ఇప్పటికీ మణివర్మ ఇంట్లోనే ఉండి ఉంటుంది" అని చెప్పాడు.

"అయితే పదండి. మణివర్మ ఇంటికి వెళ్దాం" ఆసక్తిగా అడిగాడు కందర్పుడు.

**ఉపాధ్యాయుడు పెదవి విరిచి..**

"మణివర్మ మహామూరుడు. అనుమతిలేనిదే చీమనైనా తన ఇంట్లోకి రానీయడు. తాను ఇల్లు వదిలి బయటికి రాడు. అటువంటివాడి వద్ద నేర్పుగా పని సాధించుకోవాలి" అని చెప్పాడు.

ఆ నిమిషం నుంచి కందర్పుడు అదే పనిలో ఉన్నాడు. ఒకనాడు సామాన్య పౌరునిలా వేషం వేసుకుని బయల్దేరాడు. కంచుకోటలా ఎత్తయిన ప్రహరీ, పటిష్టమైన సింహద్వారం కలిగిన మణివర్మ ఇంటికి కొద్దిదూరంలో నిలబడి వచ్చేపోయేవారిని గమనించసాగాడు. కొంతసేపటికి మణివర్మ ఇంట్లోంచి ఒక వృద్ధుడు బయటికి వచ్చాడు. కందర్పుడు అతనితో మెల్లిగా మాట కలిపాడు. మణివర్మ ఇంటి సంగతులు కొన్ని రాబట్టాడు.

"మణివర్మ కోపదారి మనిషి. భార్యను చీటికిమాటికి కొడుతుంటాడు. మనుమరాలైన సుభద్రను మాత్రమే ప్రేమగా చూస్తాడు. ఎప్పుడూ తన గదిలో ఒంటరిగా ఉండి, శక్తిపూజ చేసుకుంటూ ఉంటాడు. సుభద్ర చక్కటి పూలతోట ఒకటి పెంచుకుంటున్నది. నేను తోటమాలిగా పనిచేస్తున్నాను" అని వృద్ధుడు చెప్పుకొచ్చాడు.

ఆ విషయాలన్నీ పదేపదే తర్కించుకున్న తరువాత, "తాతా! నువ్వు నాకో సాయం చేసిపెట్టాలి. ఆరోగ్యం సరిగాలేదని వంకపెట్టి, నీకు సహాయకునిగా నీతోపాటు నన్ను కూడా పనికి తీసుకెళ్లు" అని కందర్పుడు బతిమాలాడు.

"ఈ సంగతి మణివర్మకు తెలిస్తే తోలు ఒలిచేస్తాడు. ఆయన అనుమతి లేకుండా పురుగైనా ఆ ఇంట్లో కాలుపెట్టలేదు" అని భయపెట్టాడు వృద్ధుడు.

అతని చేతిలో వరహాలమూట పెట్టాడు కందర్పుడు. వృద్ధుడి కళ్లు మెరిశాయి. మరునాడు ఇద్దరూ కలిసి మణివర్మ ఇంటికి వెళ్లారు. సుభద్ర తలుపు తీసింది. ముసలాయనతోపాటు కందర్పుడు కూడా లోపలికి ప్రవేశించడం ఆమె గమనించలేదు. కానీ, కందర్పుడు తేరిపార చూశాడు. ఆమె ముఖ కవళికలను

**మనసులో ముద్రించుకున్నాడు.**

వృద్ధుడు మొక్కలకు నీళ్లు తోడుతుంటే.. కందర్పుడు ఓ చెట్టుకింద మట్టిలో పుల్లతో గీస్తూ ఆడసాగాడు. కొంతసేపటికి సుభద్ర వచ్చింది.

"ఏమయ్యా! ఆ ముసలాయన అంతలా కష్టపడుతుంటే నువ్వు మాత్రం సోమరిపోతులా కూర్చున్నావేం?! కూలి తీసుకోవడం లేదా?" అని నిలదీసింది.

"ఏం చేయను మరి.. నాకీ మోటుపని అలవాటు లేదు. తోడుగా ఉండమని తాత పిలిస్తే వచ్చాను. నాకు తెలిసిన పని ఇదొక్కటే" అని కందర్పుడు ఆమె చేతికి ఒక చిత్రపటాన్ని చూపించాడు.

అందులో ఒక సుందరమైన ఉద్యానంలో ఆలుమగలు విహరిస్తున్నట్లు గీశాడు.

"ఈ అమ్మాయి బొమ్మ నా పోలికలో గీశావేం?!" అడిగింది సుభద్ర. కందర్పుడు నవ్వి ఊరుకున్నాడు.

"అబ్బాయి బొమ్మ నీ పోలికలో ఉన్నట్లుందేం?!" అని కోపం ప్రదర్శించింది. "అవునా! నాకు తెలియదే.." అమాయకత్వాన్ని నటించాడు కందర్పుడు. ఆమె కోపమూ, అతని అమాయకత్వమూ రెండూ నిజమైనవి కావు. ఆ తరువాత వాళ్లిద్దరి మధ్య చాలా సుదీర్ఘమైన సంభాషణ నడిచింది. కానీ ఆ మాటలేవీ అక్షరాల్లో ఒదగవు. అదంతా ఒట్టి కళ్ల భాష మాత్రమే.

**ఆ భాషకు ముగింపుగా సుభద్ర..**

"నాకు చిత్రలేఖనం నేర్చుకోవాలని చాలాకాలం నుంచి ఆశ. నేర్పించగలవా?" అని అడిగింది.

అందుకు కందర్పుడు ఒప్పుకొని.. అప్పటికప్పుడే ఆమెకు బోధన ప్రారంభించాడు. బొమ్మగీస్తున్న సమయంలో అతని వేళ్లకేసి ఆదమరుపుగా చూసే సరికి రత్నపుటుంగరం తళుక్కున మెరిసింది.

"ఎవరు నువ్వు? ఇంత డబ్బున్న వాడివి కూలిపనికి ఎందుకు వచ్చావు?!" అని నిలదీసింది. "చల్లకు వచ్చి ముంతదాచిపెట్టడం ఎందుకు?! నేను యువరాజు కందర్పుడను" అని చెప్పాడు.

**ఆ మాటలతో నిలువెల్లా కంపించిపోయింది సుభద్ర.**

"యువరాజులవారా? మా ఇంటికి వేంచేశారా?! ఇంతసేపూ నేను మిమ్మల్ని మామూలు కూలివాడిలా పరిగణించానా?!" అని అస్థిమితంగా అటూ ఇటూ తిరుగుతూ తన మనసులోని కలవరపాటును ప్రదర్శించింది. ఉన్నట్లుండి అతని పాదాలకు నమస్కరించింది.

**ఆమెను లేవనెత్తి..**

"అమ్మాణీ! మరేమీ పరవాలేదు. నేను నీ సహాయం కోరి వచ్చాను. మీ తాత సాక్షాత్తూ విశ్వకర్మ అవతారమేనని చెప్పుకొంటారు. మీ ఇంటిలో ఎన్నెన్నో వింత వస్తువులు ఉన్నాయని విన్నాను. వాటిని చూడాలని నా కోరిక. చూపగలవా?!" అడిగాడు కందర్పుడు.

**గుండెల మీద చేయి వేసుకుని..**

"మా తాతకు తెలిస్తే నా తల తీస్తాడు" అని చెప్పింది.

"మనసుంటే మార్గముండదా?! ఇంత దయగల దానివి ఈమాత్రం సాయం చేయలేవా" అంటూ కన్ను గిలిపాడు కందర్పుడు.

**దాంతో మరింత తబ్బిబ్బుపడింది సుభద్ర.**

"ఒక పనిచేయండి. రాత్రి పొద్దుపోయేదాకా ఓపిక పట్టండి. ఆ తరువాత మనం తాత గదిలోకి వెళ్లవచ్చు" అని చెప్పి, కందర్పుణ్ని తన గదిలోకి తీసుకుపోయింది.

అన్ని పనులూ పూర్తిచేసి, తాళపుచెవులు దొంగతనంగా తీసుకువచ్చింది. కందర్పుని తీసుకుని, వింత వస్తువులున్న గదిలో ప్రవేశించింది.

"నేను, మా తాత కాకుండా ఈ గదిలోకి వచ్చిన మూడోవ్యక్తి మీరే" అన్నది సుభద్ర.

"నిజమా!" అంటూ ఆమె భుజాలమీద చేయివేసి, అక్కడున్న విశేషాలన్నీ ఒక్కటొక్కటిగా చూడసాగాడు కందర్పుడు. చివరగా అతడు అన్వేషిస్తున్న తోలుజింక కనిపించింది. దీపపు వెలుగులో పరిశీలించి చూడగా దానిపై ఒక శాసనం ఉంది. అందులో..

'ఈ తోలుజింక కుడిచెవిలోఉన్న బిరడా తీసి, నోటితో గాలి పూరించాలి. అప్పుడిది గుర్రంలా లేచి నిలబడుతుంది. మళ్లీ బిరడా బిగించి, దీనిని అధిరోహించాలి. కుడి, ఎడమలకు ప్రయాణించడానికి దీని చెవులే మీటలుగా పనిచేస్తాయి. నెత్తిమీద ఉన్న సీలను కుడికి, ఎడమకు తిప్పడం ద్వారా పైకి, కిందికి కూడా ప్రయాణించవచ్చు..' అని రాసి ఉంది.

జింకను తిరిగి అక్కడే పెట్టేసి, సుభద్రవైపు తిరిగాడు కందర్పుడు. ఆమె చిబుకాన్ని కుడిచేతి చూపుడువేలితో ఎత్తిపట్టుకుని, చూపులో చూపు నిలిపి..

"నీకు నామీద ఎంత అనురాగం లేకపోతే.. ఇంత విలువైన వస్తువులను నాకు చూపిస్తావు?! దీనికి ప్రతిఫలంగా నీకేం ఇవ్వగలను?! నా ప్రియపత్నిగా చేసుకుంటానని బాస చేస్తున్నాను. నన్ను అంగీకరిస్తావు కదూ!" అన్నాడు.

ఆమె సిగ్గుపడి కన్నులు వాల్చింది. అతడామె అధరాన్ని చుంబించాడు. మరో అడుగు ముందుకు పడకముందే ఇద్దరూ విడివడ్డారు.

"సుభద్రా! మా తల్లిదండ్రులను ఒప్పించి కానీ, నిన్ను చేపట్టలేను. ప్రస్తుతానికి మన ప్రేమచిహ్నంగా ఈ తోలుజింకను నాతో తీసుకుపోతున్నాను. మీ తాతకు అనుమానం రాకుండా ఉండేందుకు అచ్చంగా దీనిలాగే ఉండే మరోజింక తయారుచేయించి పంపిస్తాను" అని చెప్పాడు కందర్పుడు.

ఏదో మత్తు జల్లిన దానిలా ఏమీ మాట్లాడలేక పోయింది సుభద్ర. ఆమె చూస్తుండగానే జింకను పూరించి, గాలిలోకి ఎగిరి చీకట్లో కలిసిపోయాడు. ఎవరికీ తెలియకుండా, ఒక శిల్పిచేత ఆ జింకకు నకలు తయారుచేయించి, సుభద్రకు అందేలా చేశాడు. అనంతరం తన ఉపాధ్యాయునికి ఆ జింకను చూపించి..

"ఆర్యా! మీ అనుగ్రహం వల్ల నేను తలపెట్టిన కార్యం సఫలమైంది. హిమాలయాలకు ఆవల ఉన్న దేశాలను చూసి రావాలని అనుకుంటున్నాను. ఒక్కమాసంలోగా తిరిగివస్తాను. నేను వెళ్లిన తరువాత మా తల్లి దండ్రులు బెంగపెట్టుకోకుండా మీరే చూసుకోవాలి" అని కోరాడు.

మరునాడే చీకటిపొద్దున కొన్ని ఆహార పదార్థాలను మూటగట్టుకుని తోలుజింకను పూరించాడు.

దానిని అధిరోహించి.. 'జయ పరమేశ్వరా!' అంటూ మర తిప్పాడు. వెంటనే జింక ఆకాశంలోకి ఎగిరింది. కందర్పుడు ఉత్తరాభిముఖంగా ప్రయాణించసాగాడు. గరుత్మంతుని కంటే వేగంగా జింక ఎగురుతున్నది. చిన్న కుదుపుకానీ, ప్రయాణపు బడలిక గానీ లేవు. మధ్యాహ్నా వేళకు హిమాలయాలకు చేరి, అక్కడ కొంతసేపు విశ్రమించాడు. మళ్లీ జింకనెక్కి మరింత ఉత్తరానికి పోయాడు. హిమాలయాలకు ఆవలివైపు అనేక పర్వతాలు, అడవులు దాటాడు.

మరొక్క జాములో సాయంత్రం కానుందనగా, అశేష జనవాహినితో నిండిన మహాపట్టణాన్ని గగనతలం నుంచి చూశాడు. ఊరి బయటనే కిందికి దిగి, తోలుజింక ఎడమచెవి బిరడా తీయగానే.. గాలిపోయి, కుంచించుకు పోయింది. దానిని చుట్టచుట్టి చంకలో పెట్టుకుని పట్టణంలో ప్రవేశించాడు. పది అడుగులు నడిచాడో లేదో రక్షకభటులు అడ్డం వచ్చారు.

"ఎవరు నువ్వు? ఏ దేశం వాడివి? సుంకం చెల్లించకుండా పట్టణంలోకి రావడానికి వీల్లేదు" అన్నారు.

కందర్పునికి వాళ్ల భాష అర్థం కాలేదు. అతడేదో చెప్పబోయాడు. అంతలోనే.. "వీడు తోలు కూడా తీసుకు వస్తున్నాడు. దీనికి వేరుగా సుంకం కట్టాలి. పదవయ్యా! కొత్వాల్ వద్దకు" అంటూ తోలుజింకను లాక్కుని, మెడమీద చెయ్యివేసి ముందుకు తోశారు.



## ఇకమతులోడి దగ్గర పైసలు కొట్టేయబోయి ఊపు సాపు చేసుకున్న దొంగోడు

ఒక ఊర్లె ఒక ఇకమతులోడు ఉంటుండె. బమ్మిని తిమ్మిజేసుట్ల.. తిమ్మిని బమ్మిజేసుట్ల ఆనసోంటోడు ఆ సుట్టుపక్కల నూరు మైళ్ల దాంక బాణమేశినా కనిపియ్యడు. ఆల్లింట్ల దేవుని పండుగుందని అత్తగారిని, సుట్టాలను అందరిని విలిశి.. పండుక్కు మ్యాకపిల్లను కొనుక్కద్దమని పక్కూరు సంతకు వోయిండు. ఆడ ఏమి దెల్వనోని లెక్క ఎడ్డెడ్డిగ మాట్లాడుకుంట.. మంచి మ్యాకపిల్లను అగ్వసగ్వకు గొన్నడు. ఈని ఎడ్డిర్కం జూసి.. పాపమని తక్వ ధరకే మ్యాకపిల్లను అమ్మిండు సావుకారి. ఈడు అంగట్లకు అచ్చినప్పటి సంది.. మర్లివోయెదాంక, ఈని కావలే గాశిండు ఓ దొంగోడు. అగ్వల మ్యాకపిల్ల దొర్కిందన్న మురిపెంల ఆడీడ దిరిగి ఆల్సం జేసిండు. ఇంటికి మర్లెవారకు పొద్దుగూక వట్టింది. అడివిలకెల్లి వోవాలె! దొంగలుగిట్ల ఉంటరని జెల్దిజెల్దిన నడువ వట్టిండు. నట్టనడిమిట్లకు వోంగనే, ఈని కోసమే సూత్తున్న దొంగోడు శెట్టు సాటుకెల్లి అచ్చి ఎదురంగ నిలుసున్నడు. నడుముకు బెల్టు, డబ్బాల్‌డబ్బాల లుంగీ, శేతుల గుత్పకట్టె.. అన్ని సూడంగనే ఇకమతులోనికి ఇషయం అర్తమయ్యింది. ఇకమతుతోని ఎట్లనన్న తప్పిచ్చుకో వాలని.. "ఏందన్న.. ఈ అడివిల ఏం జేత్తున్నవన్న?" అంట ఎడ్డిఎడ్డిగ అడిగిండు. దానికి ఆ దొంగోడు.. "కనిపిత్తలేదారా? నేను గజదొంగ గంగులును. నక్రాల్ జెయ్యకుంట నీకాడున్న పైసలు, మ్యాకపిల్ల, మెడలున్న కంటె, పెయ్యిమీదున్న బట్టలు అన్ని దీశి ఆడవెట్టి.. ఎన్కకు మర్లకుంటవో! లేదంటె గుత్పకట్టె జూశినవ్ గదా! ఇయ్యరమయ్యర జోపుత" అనుకుంట.. సుట్ట ముట్టిచ్చుకొని నిలుసున్నడు. దొంగోడు శేరైతే మనోడు సవశేరాయె.. ఆడు జెప్పినట్టే మ్యాకపిల్లను దించి శెట్టుకు గట్టేశిండు. కీసలకెల్లి ఆయిన్ని పైసలు దీశి కింద వోశిండు. పెయ్యిమీదున్న కంటె.. ఎండి కడెం దీశి ఆని కాళ్లకాడ వెట్టిండు. "అన్నా! సలి వెడ్తాంది.. ఇంట్ల అత్తగారోల్లున్నరు. పెయ్యిమీద బట్టల్లేకుంట వోతె పురాత ఇజ్జత్ వోతది. జర బట్టలుండనియ్యరాదు" అంట బతిమి లాడిండు. 'పుక్యానికె బంగారం, ఎండి, మ్యాక అచ్చినయి..

పాత బట్టలుంటేంది? లేకుంటేంది?' అనుకొని.. "గట్లనే తియ్యి" అని.. అన్ని సదురుకొని ముల్లె గట్టుకోవట్టిండు. అంతట్లకే మన ఇకమతులోడు.. "అన్నా! నువ్వు సూత్తె మంచోని లెక్క గొడుతున్నవ్. సంతకచ్చి ఏం దీస్కపోకుంటె ఎడ్డోడనుకుంటరు. నీ గుత్పకట్టె కొత్తగనె ఉంది గద. నాకియ్యరాదే" అంట ఎడ్డెడ్డిగ అడిగిండు. ఎడ్డోనితోని ఏమైతదని.. "ఇగవటు" అని గుత్పను ఇసిరేశిండు. కట్టె అందుకోంగనే.. మర్లేశి దొంగోన్ని ఇయ్యరమయ్యర జోపుడు వెట్టిండు. "అయ్యా.. అవ్వా.. సత్తిన్రో!" అనుకుంట.. అన్ని ఆన్నే వారేశి, చెంగోబిల్ల అనుకుంట ఉరికిండు తెలివితక్వ దొంగోడు. ఈని ముల్లెనే గాక దొంగోని ముల్లెగూడ సదుర్కోని ఇకమతులోడు అత్తగారోళ్ల ముంగట రుబాబుతోని ఇంటికి జేరిండు.



## ప్రతీ పూట.. అదే పాట!

ఎ అన్ని రుతువుల్లోనూ చలికాలమంటే ఇష్టం. వణికించే వాతావరణంలోనూ అలవాటు ప్రకారం ఉదయం ఆరు గంటలకే నిద్రలేచే వాళ్లం. పుష్య మాసపు చలిగాలి ఒంటికి తాకి, చెవులకు సోకి వెళ్తుంటే.. ఒక్కోసారి హాయిగా అనిపించినా, ఎక్కువసార్లు భయపెట్టేది. మార్గశిరంలో అమ్మ ధనుర్మాస వ్రతాన్ని పాటించేది. తెల్లవారుజామున మూడున్నరకే నిద్రలేచి వెళ్తూ, తను కప్పుకొన్న దుప్పటి తీసి నాకూ, ఇంకొకటి అక్కకూ కప్పేది. పరిచితమైన అమ్మ స్పర్శతో, మరింత వెచ్చగా, హాయిగా.. అమ్మకు దగ్గరగా జరిగి, తన పొట్టలో ముడుచుకుని పడుకున్న అనుభూతి కలిగేది. పదేళ్ల వయసులోనూ మాకు స్వెటర్స్ ఉన్న జ్ఞాపకం లేదు. తల పైనుంచి చెవుల మీదుగా నడుము కిందిదాకా వేలాడేట్టు మెడ దగ్గర ముడివేసి హరికంతం కట్టేవారు. తెల్లవారుజామునే అన్ని పనులు పూర్తిచేసినా కూడా.. అమ్మలో అలసట కనిపించేది కాదు. నేను, అక్క బడికి వెళ్లేటప్పుడు ఆ నెల రోజులూ బియ్యం, పెసరపప్పు, బెల్లం, మిరియాలు, జీలకర్ర వేసి వండిన పొంగలి తినేవాళ్లం. లేవగానే పెరడంతా తిరుగుతూ.. 'హ! హ!' అనుకుంటూ నోళ్లు తెరిచి, చలికి నోట్లోంచి తెల్లని పొగలు వస్తుంటే ఆనందించేవాళ్లం. అంత చలిలోనూ మా బావినీళ్లు గోరువెచ్చగా ఉండటం ఆశ్చర్యం కలిగించేది. మండువేసవిలో మిట్ట మధ్యాహ్నం పూట బావిలో నీళ్లు చేదితే.. కొత్త కుండలో నీళ్లలా ఎంతో చల్లగా ఉండటం కూడా అబ్బురపరిచేది. చలికాలం సాయంత్రాలు ఇప్పటికీ నానమ్మ బాగా గుర్తుకొస్తుంది. కొంచెం చీకటి పడగానే ఆమె దక్షిణపు మనసాలలో ఉన్న కుంపటి రాజేసేది. అన్నట్టు, ఈ కుంపటి గురించి కొంత చెప్పాలి. అది బొగ్గుల కుంపటి కాదు. మట్టితోచేసిన పూలకుండీ లాంటిది. దానిలో పిడకలు ఉండేవి. ఇంట్లో ఎప్పటికీ నిప్పు ఆరకుండా ఉండటానికి అన్నమాట. రాత్రి నన్నూ, అక్కనూ ఆ కుంపటి ముందు కూర్చోబెట్టుకునేది నానమ్మ. తన చేతులను కుంపటికి కొంచెం పైన పెట్టి ఆ వెచ్చని చేతులతో మా చెంపలను కాపేది. నానమ్మ గొంతు శ్రావ్యంగా ఉండేది. పాటలు పాడుతూ రోజూ ఒకే కథ చెప్పేది. అయినా వినేవాళ్లం. ఓ దేశాన్నేలే రాజుకు ఏడుగురు కూతుర్లు. ఓ రోజు రాణిగారి పూజ కోసం ఏడుగురూ పొన్న పూలు కోసుకుని రావడానికి వెళ్తారు. మిగిలినవాళ్లంతా కలిసి అందరిలోకి ఆఖరి పిల్లను కావాలనే చెట్టు మీద వదిలేస్తారు. అంతలో పులి వచ్చి ఆ పిల్లకేసి గాండ్రించి చూస్తూ ఉంటుంది. పిల్ల ఏడుస్తూ.. 'దింపనైనా దింపు.. మింగనైనా మింగు' అంటుంది. ఆ పులికి రెండోదే నచ్చి అదే చేస్తుంది. ఆ మింగడంలో పిల్ల చిటికెన వేలు కిందపడిపోయి, కొన్నాళ్లకు ఓ జంగమయ్యకు దొరుకుతుంది. దాన్ని శొంఠి కొమ్ము అనుకుని ఇంటికి తీసుకెళ్లి భార్యకు ఇస్తే.. ఆమె దాన్ని సర్కటాల కుండలో వేసి మూతపెడుతుంది. ఓ రోజు తలనొప్పికి శొంఠి కొమ్ము అరగదీసి రాయమంటూ భార్యను అడగగా..

ఆమె వెళ్లి చూస్తే, అందులో ఒక అందమైన అమ్మాయి కనిపిస్తుంది. వాళ్లు ఆ పిల్లను పెంచుకుంటారు. జంగమయ్య తన వీపుపై ఆ పిల్లను కట్టుకుని, జోలెలో అడుక్కు తింటూంటే.. ఆ పిల్లే పాటలు పాడుతుంది. రెడీమేడ్ సింగర్ దొరికిందని అతను సంతోషంగా మరింతగా అడుక్కు తింటాడు. ఓ రోజు రాజమందిరం ముందు నుంచి వెళ్తూ ఉండగా.. ఆ పిల్ల గుర్తుపట్టి, సిన్మా క్లయిమాక్స్ సీన్లో హీరోయిన్‌లా పెద్ద గొంతుతో 'రావా! మొరవినవా!' అంటూ దేవుణ్ని నిలదీస్తూ పాడేసరికి, రాణీగారు గుర్తుపట్టి కోట గుమ్మం దాకా పరుగెత్తి, తన కూతుర్ని తాను తెచ్చుకుంటుంది.